# అక్షర రేఖ


తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8







# కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా సాధిస్తాం



- ట్రిబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించాలి
- 904 టీఎంసీలు కేటాయించేలా పట్టుబట్టాలి
- నీటిపారుదల శాఖ నిపుణులు, న్యాయవాదులతో సీఎం రేవంత్‌రెడ్డి
- నీటి వాటాల సాధనలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ
- అవసరమైన ఆధారాలన్నీ న్యాయనిపుణులకు అందించాలి

**హైదరాబాద్:**

కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలిస్తుండటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్‌తోపాటు పులిచింతలలోని జలవిద్యుత్తు ప్రాజెక్టులు మూతపడే ప్రమాదం ముంచుకొచ్చింది. తెలంగాణ తరపున సరైన వాదనలను వినిపించేందుకు ఇదే మంచి అవకాశం. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ జారవిడవొద్దు. "కృష్ణాలో నికర, మిగులు, వరద జలాల్లో ఏవైనా సరే... తెలంగాణకు చెందాల్సిన వాటాలో చుక్క నీటిని కూడా వదులుకునేది లేదు. మన రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన 904 టీఎంసీల వాటాను సాధించి తీరుతాం. ఇందుకోసం ట్రిబ్యునల్‌లో సమర్థ వాదనలు వినిపించడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలి" అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైన ఆధారాలన్నీ న్యాయనిపుణులకు అందించాలని ఇంజినీర్లు, అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని, రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో దిల్లీలో కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ విచారణ జరగనుండగా తెలంగాణ తుది వాదనలు వినిపించనుంది. ఈ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై శనివారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ మంత్రి - మిగతా 2లో



# శాంతి, సౌభాగ్యాలకు చిహ్నంగా మారుద్దాం

- మణిపుర్ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు
- హింసను వీడాలని గ్రూపులకు విజ్ఞప్తి
- ఘర్షణల తర్వాత తొలిసారిగా పర్యటన
- నిరాశ్రయ బాధితులకు ఓదార్పు
- 'ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపం మణిపూర్
- దురదృష్టవశాత్తూ హింసవల్ల అందమైన రాష్ట్రంపై మరక పడింది.

3లో

# సింగిల్ డిజిట్ శిక్షలేనా ?

- కేసులు నమోదు చేస్తున్నా.. శిక్షల శాతం ఎందుకు పెరగడం లేదు?
- ఒక లైసెన్సు తీసుకొని మూడు బార్లు నడిపిస్తుంటే మీ నిఘా ఏమైనట్టు?
- ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సమీక్షలో మంత్రి జూపల్లి ప్రశ్నల పరంపర
- పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో సరిపెట్టి నీళ్లు నమిలిన యంత్రాంగం
- కింగ్‌పిన్‌లను గుర్తించి పీడీ చట్టం పెట్టండి
- అవసరమైతే ఆయుధాలిస్తాం... ఉక్కుపాదం మోపాలని మంత్రి ఆదేశాలు



**హైదరాబాద్**

'ప్రతిరోజూ అక్కడో ఇక్కడో దాడి చేసి అక్రమ మద్యం, గంజాయి, డ్రగ్స్ పట్టుకుంటున్నారు. కేసులు నమోదు చేస్తున్నారు. ఇటీవలి కాలంలో ఈ దాడులు కొంత ఎక్కువగానే కనిపిస్తున్నాయి. కానీ, మరి ఈ కేసుల్లో నిందితులకు శిక్షలెందుకు పడడం లేదు ? శిక్షలు సింగిల్ డిజిట్‌కే పరిమితమా? శిక్షల శాతం గతం కంటే ఎందుకు పెరగడం లేదు'అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ప్రశ్నించారు. 'మహారాష్ట్ర పోలీసులు ఇక్కడకు వచ్చి డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించేంతవరకు సమాచారం మీకెందుకు రాలేదు? మీ నిఘా ఏం చేస్తున్నట్టు? ఒక్క బార్‌షాప్ కోసం లైసెన్స్ తీసుకొని అదే లైసెన్స్ మీద రెండు, మూడు బార్లు నడిపిస్తుంటే మీ నిఘా ఏమైంది? వైన్‌షాపులు, బార్లపై నిఘా ఎందుకు తగ్గిపోయింది'అని ఆయన నిలదీశారు. శనివారం నాంపల్లిలోని తెలంగాణ ఆబ్కారీ భవన్‌లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్టీఎఫ్, డీటీఎఫ్ అధికారుల పనితీరుపై మంత్రి సమీక్షించారు. అక్రమ, కల్తీ మద్యం, కల్లు, డ్రగ్స్, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగం, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ - మిగతా 2లో

# రేయింబవళ్లు.. రైతుల క్యూ!



- యూరియా కోసం తప్పని తిప్పలు.. ఆగ్రహంలో రోడ్డెక్కుతున్న అన్నదాతలు
- క్యూలో ఘర్షణలు పెరగడంతో క్విక్ రియాక్ట్ టీంల పహారా, పోలీసు స్టేషన్లలో రైతులకు యూరియా టోకెన్లు
- కామారెడ్డి, మెదక్, కరీంనగర్, నల్లగొండ జిల్లాల్లో కొరత తీవ్రం
- వరి పొట్ట దశకు రావడంతో అన్నదాతల్లో ఆందోళన



# చంద్రుడిపైకి మీ పేరు!

- జాబిల్లి చుట్టిరానున్న ఎస్‌డీ కార్డ్
- ఈ కార్డులో సామాన్యుల పేర్లు
- ఆర్టెమిస్-2 మిషన్‌లో నాసా అవకాశం

3



# డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదు

- ప్రజలను హింసించే వారిని ఎవ్వర్నీ విడిచిపెట్టం
- నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కుట్ర జరుగుతోంది
- దక్షిణాది రాష్ట్రాల బలం తగ్గిపోయే ప్రమాదం ఉంది

3

# ఈవీఎంలను మ్యానిపులేట్ చేయలేరని చెప్పలేం



- చేసినట్టు ఇప్పటివరకు ఆధారాలు లేవు
- ఎస్ఐఆర్ పేరుతో ఈసీ తన పరిధి దాటింది
- పౌరసత్వాన్ని రుజువు చేసుకునే బాధ్యతను పౌరులపై వేసింది.. గతంలో ఎన్నడూ ఈసీ అలా చేసిన సందర్భం లేదు
- ప్రమాదంలో భూమి, చదువులేని పౌరుల ఓటు
- అజయ్‌గాంధీ స్మారక ఉపన్యాసంలో .. కేంద్ర ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ అశోక్ లావాసా

**హైదరాబాద్**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)లను మ్యానిపులేట్ చేసే అవకాశాలను తోసిపుచ్చలేమని కేంద్ర ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ అశోక్ లావాసా అన్నారు. అయితే, దేశంలో ఈవీఎంలను మ్యానిపులేట్ చేస్తున్నట్లు తాను భావించటంలేదని తెలిపారు. ఏ దేశంలోనూ ఈవీఎంలను దుర్వినియోగం చేసినట్టు ఆధారాలు లేవని పేర్కొన్నారు. ఈవీఎంలపై కోర్టుల్లో 40కిపైగా కేసులు వీగిపోయాయని గుర్తుచేశారు. మంతన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని విద్యారణ్య పాఠశాలలో 'కేంద్ర ఎన్నికల సంఘం: ముప్పేట దాడిలో ఓ కాపలాదారుడు'అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో అశోక్ లావాసా.. మంథన్ సహ వ్యవస్థాపకుడు 'అజయ్ గాంధీ'స్మారక ఉపన్యాసం ఇచ్చారు. సాంకేతిక రంగంలో శరవేగంగా మార్పులు వస్తున్న ప్రస్తుత తరుణంలో ఎన్నికల ప్రక్రియపై నిరంతర నిఘా ఉంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. - మిగతా 2లో




# ఇథనాల్ బ్లెండింగ్ విఫలం

- డీజిల్‌లో ఇథనాల్ కలపడం విఫలమైందని గడ్కరీ అంగీకారం
- ఐసోబ్యూటనాల్‌ను కలపడంపై పరీక్షలు చేస్తున్నట్టు వెల్లడి

## కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి అన్నారు.

**అక్షర రేఖ సెప్టెంబర్ 13, 2025–నిర్మల్:–** శనివారం జిల్లా కేంద్రంలోని పెంచనర్ల భవనంలో జరిగిన మూడవ జాతీయ లోక్ అదాలత్ సేవల, కమ్యూనిటీ మీడియేషన్ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయ మూర్తి మాట్లాడుతూ, కోర్టు కేసుల్లో రాజీ మార్గాల ద్వారా ఇరు వర్గాలకూ న్యాయం చేకూరుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు కక్షిదారులు ప్రశాంతంగా జీవించవచ్చని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి సుజన కళాసికం మాట్లాడుతూ, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోంది. వరకట్నం, గృహహింస, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులు తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చు అని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి మాట్లాడుతూ, న్యాయవాదులు ప్రజలకు లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి, వారిని కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రిమినల్, సివిల్ కేసులు, భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఆస్తి గొడవలు తదితర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ సేవలు కోర్టులపై భారాన్ని తగ్గించడమే కాకుండా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం చూపుతున్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది కేసులు ఈ విధానం ద్వారా సులభంగా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కేసులను ఉపసంహరించుకున్న వారికి న్యాయమూర్తులు, కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందనలు తెలిపారు. పలు కేసుల్లో బాధితులకు మంజూరైన నష్టపరిహార చెక్కులు, అటవీ జంతువుల దాడిలో అనంతరం అతిథులను సన్మానించారు. అంతకుముందు జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులను అటవీ శాఖ వసతి గృహంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు పూల మొక్కలతో



స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యుడు పంచాక్షరి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, ఎస్పీ జానకి షర్మిల, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో కార్యశాల సమావేశం



**అలంపూర్, సెప్టెంబర్ 13(అక్షర రేఖ) :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు శరత్ బాబు ఆధ్వర్యంలో శనివారం కార్యాశాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల గురించి చర్చించినట్లు పట్టణ అధ్యక్షులు శరత్ బాబు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఈనెల 17వ తేదీన పాలాభిషేకం, శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల్లో అర్చన అభిషేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే రక్తదాన శిబిరం నిర్వహించి పట్టణంలోని పాఠశాలల్లో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ముఖ్య అతిధిగా ఆలంపూర్ పట్టణ ఇంచార్జి నాగేశ్వర్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్, మహేష్, పట్టణ ఉపాధ్యక్షులు డి.మద్దిలేటి, కార్యదర్శి పరశురామ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యరెడ్డి, ఐటి సెల్ ఇంచార్జి వినీత్ కుమార్, పట్టణ మాజీ అధ్యక్షులు,నాగ మద్దిలేటి, బంగారు లక్ష్మణ్, 9 వ వార్డ్ బూత్ అధ్యక్షుడు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నత విద్యాసంస్థల నిరసన కార్యక్రమాలు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 13** డిగ్రీ, పిజి, ఫార్మసి, బి.ఈడి, యం.బి.ఎ., యం.సి.ఎ., ఇంజనీరింగ్ విద్యాసంస్థల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు స్థానిక యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో జిల్లా ఇంజనీరింగ్ విద్యా సంస్థల యాజమాన్యాల అధ్యక్షుడు చలసాని సాంభశివరావు అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన విద్యాసంస్థల యాజమాన్యాలు మరియు విద్యార్థి సంఘాల ప్రతినిధులతో శనివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్య అనేది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంబంధించినదని యాజమాన్యాలకు సంబంధించినది కాదని, ప్రభుత్వ నిర్ణయాల వల్ల కళాశాలను నడపటం కష్టతరంగా మారిందని తెలిపారు. అట్టడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఒపెన్ కేటగిరీ విద్యార్థులకు కూడ ఉపయోగపడి వారి జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకొనివెళ్ళడంలో కీలకంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వ నిర్లక్ష వైఖరి తో కళాశాల యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయి నాణ్యమైన విద్యను అందించటం క్లిష్టతరంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టే నిరసన కార్యక్రమాలలో భాగంగా సోమవారం రోజు మధ్యహ్నం ఖమ్మం లోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్లో గల అంభేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అదే విధంగా మంగళవారం ధర్నాచౌక్ నందు యాజమాన్య సంఘాలు మరియు అధ్యాపకులు నిరాహార దీక్షను చేపట్టి తదుపరి కార్యక్రమాన్ని ఆ రోజు ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.బి.ఐ.టి. కృష్ణ, విజయ కాలేజి ఉషాకిరణ్, శ్రీ చైతన్య శ్రీధర్, ప్రియదర్శిని నవీన్, మ్యాక్స్ కాలేజి సత్యనారాయణ, డిగ్రీ కళాశాలల భాద్యులు ప్రభాకర్ రెడ్డి మరియు ఇతర విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతలి

సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్న జాదవ్



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 13 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్)** మానవ మనుగడ కోసం పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (బొగ్గు రవాణా) మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న జాదవ్ అన్నారు. ఆర్జీవన్ ఏరియా ఎక్స్‌ప్లోరేషన్ డిపార్ట్‌మెంట్ సమీపంలోని దుర్గామాత గుడి ప్రాంగణంలో శనివారం జరిగిన వృక్షారోపణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనము నేడు నాటే మొక్కలు రేపటి తరాలకు ప్రాణవాయువును అందిస్తాయి. వాతావరణ సమతుల్యతను కాపాడతాయి. బొగ్గు తవ్వకం, రవాణా ప్రక్రియలో ప్రకృతికి కలిగే నష్టాన్ని భర్తీ చేయడానికి ప్రతి ఒక్కరూ కనీసం వంద మొక్కలు నాటి, సింగరేణి పరిసరాలను హరితవనాలుగా తీర్చిదిద్దాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (ఫారెస్ట్రీ) శ్రీ బానోత్ కర్ణ ఆధ్వర్యంలో కొబ్బరి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో ఆర్జీవన్ ఏరియా జీఎం శ్రీ లలిత్‌కుమార్, సీఎండీ ఆఫీస్ నుండి ఏజీఎం(క్వాలిటీ), డీజీఎం(క్వాలిటీ) హరీసింగ్, కెమిస్ట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సమస్త ఎన్నికల్లో బిజెపి ముందు వరుసలో ఉండాలి

జిల్లా అధ్యక్షులు చౌద రమేష్

**రఘునాథపల్లి / అక్షర రేఖ అక్టోబర్13** మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన సేవా పక్షం మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదినం మరియు గాంధీ జయంతిల సందర్భంగా సెప్టెంబర్ 17 తారీకు నుండి అక్టోబర్ 2వ తేది వరకు మండల, బూత్ స్థాయిలో జరగబోయే సేవా కార్యక్రమాల్లో అందరూ పాల్గొని ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు మెంబర్,ఎంపిటిసి,జడ్పిటిసి అన్ని స్థానాలలో పార్టీ తరపున అభ్యర్థులను నిలిపి అధిక స్థానాలు బిజెపి కైవసం చేసుకోవాలి అన్నారు.అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉన్నందున కాంగ్రెస్, టిబి ఆర్ఎస్ లకు బుద్ధి చెప్పి బిజెపి జెండా ఎగర వేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి మండల సేవా పక్షం ముఖ్యఅతిథి జనగామ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాల్నే శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని



అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు, జిల్లా కార్యదర్శులు వల్లాల వెంకటేష్, చౌదరపల్లి సతీష్, కేశపురం రవి, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రామకోటి నాయక్, సోషల్ మీడియా ఇన్చార్జి కదుగాయ రమేష్, సీనియర్ నాయకులు ప్రభాకర్,వల్లాల ఉపేందర్, లెక్కల దామోదర్ రెడ్డి, శ్రీకాంత్,మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్, ఉపాధ్యక్షులు గాదె ఉపేందర్ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కీర్తి వెంకటేష్,, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బోల్ల అఖిల్, బీజేవైఎం మండల అధ్యక్షులు బోల్ల రాజ్ కుమార్, చేవ్వ రాజు, భూక్యా ప్రవీణ్, జిల్లా నాయకులు మండల నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తాం

జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్.




**జగిత్యాల ప్రతినిధి, మానేరు సురేష్, సెప్టెంబర్ 13,అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కు చెందిన బండి తరాల శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ సామాన్య ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ ఉంటే గతంలో శ్రీకాంత్ పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించిన శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో శాంతి భద్రతలకు తరుచూ విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నందున పీడి ఆక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీని నిందితునికి కరీంనగర్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు తెలంగాణా నియంత్రణ చట్టం ప్రకారం నేరాలకు పాల్పడే వారిని నేరస్తునిగా నిర్ధారించి ఇతని బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పి.డి.యాక్ట్ పెట్టడం జరిగింది అని అన్నారు ఇట్టి నిందితునిపై గతంలో హత్య ,పలు హత్యయత్నం లు , దొంగతనాలు,బెదిరింపులకు పాల్పడిన 20 కేసులు నమోదు కావడం జరిగింది ఈ సందర్భం గా ఎస్పి మాట్లాడుతూ సామాన్య ప్రజల భద్రత కోసం నేరప్రవర్తన కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాము తెలియచేశారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై పీడీ యాక్ట్ తో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ (ఎక్సటర్నమెంట్ ఆర్డర్స్) కూడా అమలు చేస్తాము. జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీషీటర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, పునరావృత నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కృషి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

## లాఫ్టర్ యోగ జాతీయ సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 13** ఖమ్మం పెవెలెం గ్రామంలో ఈరోజు ఖమ్మం లో 12 1025 ఆదివారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరగబోయే లాఫ్టర యోగ జాతీయ సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది ఆ సదస్సులో ముఖ్య అతిథులుగా తెలంగాణ మంత్రులు ఆంధ్ర మంత్రులు ఆయుష్ డిపార్ట్మెంట్ వారు విశిష్ట అతిథులుగా అంతర్జాతీయ లాఫ్టార్ యోగ గురువు డాక్టర్ మదన కటారి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లాఫ్టార్ యోగ గురువులు సంస్థలు ఆంధ్ర తెలంగాణ నుంచి యోగా అసోసియేషన్ వాకర్ అసోసియేషన్స్ ముఖ్య బాధ్యులు కార్యక్రమంలో నవ్వే జీవన కళ వెంకటరమణ మరికంటి నమాలు లాఫ్టరి ఇస్ ద బెస్ట్ చేసి మెడిసిన్ పుస్తకవిష్కరణతో పాటుగా లోగో ఆవిష్కరణలు మధ్యాహ్న భోజన కార్యక్రమాలు తెలుగు రాష్ట్రాల్లో లాఫ్టార్ యోగ సొసైటీస్ ,క్లబ్స్ ప్రారంభ సూచికంగా ఖమ్మం లో లాఫ్టర్ యోగా సొసైటీ ప్రారంభోత్సవం కూడా జరుగును అని లాఫ్టర్ యోగ సొసైటీ మరియు తెలంగాణ యోగ సంఘ రాష్ట్ర అధ్యక్ష సేవక్ మరికంటి వెంకట్ కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యాంశంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్చాలని యోగశాస్త్రకారులను నామినేటెడ్ పద్ధతి ద్వారా చట్టసభల్లోకి తీసుకోవాలని గ్రామ మండల స్థాయిలో 50 వేల మందిని యోగ బోధకులను నియమించాలని యోగా మంత్రిత్వ శాఖ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టులో పిల్ దాఖలు చేసిన అడ్వకేట్ తెలిపారు ఈ కార్యక్రమాన్ని జయప్రదం



చేయడం కోసం వేలాదిగా తరలిరావాలని ఆనంద జీవన విధానాన్ని తెలుసుకొనే గొప్ప సదస్సుని దీంట్లో అనేక రకాల వైద్యులతో పాటుగా జీవన విధానాలు కూడా తెలియజేస్తారని, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వేలాదిమంది హాజరు కావలసిందిగా కోరారు ఈరోజు పెవిలియన్ గ్రౌండ్లో నిర్వహించిన నవ్వే జీవన కళ కార్యక్రమానికి సుమారుగా 200 మంది హాజరై నవ్వులతో నృత్యాలతో ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొని ఆనందం పంచుకున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాకం శ్యామ్ వెంకట్ సత్యంగమ శివ లక్ష్మీ సరళ ఇంకా అనేకమంది పాల్గొన్నారు. 11 వ తారీకు ఖమ్మం పాత బస్టాండ్ నుంచి జెడ్పీ సెంటర్ వరకు లాఫ్టర్ యోగ జాతీయ సదస్సు నవ్వుల యోగ మహా ర్యాలీ ఉంటుందని ర్యాలీకి వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల ప్రతినిధి,మానేరు సురేష్, సెప్టెంబర్ 13,అక్షరరేఖ. న్యూస్** జగిత్యాల పట్టణ 9వ వార్డులో ఒక కోటి ఇరవై అయిదు లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ ఓద్ధి శ్రీలత రామ్మోహన్ రావు,అడువల లక్ష్మణ్,మాజీ రామాలయ చైర్మెన్ బ్రహ్మాండబెరి నరేష్,ఏఈ శరన్, గౌరీశెట్టి హరీష్,నాయకులు, అధికారులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## భారత రాజ్యాంగాన్ని రక్షించండి భారత రాజ్యాంగాన్ని కాపాడుదాం రండి భారత రాజ్యాంగం ఈ దేశానికి దిశ దశ . 1979 స్వతంత్ర దినోత్సవం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 13** ఈసందర్భంగా ఖమ్మం జిల్లాలో రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఇప్పటికైనా రాజ్యాంగం హక్కు కోసం చేయాలని ఈ విధంగా ప్రతి ఒక్క పౌరుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు నీ కాపాడుదాం ఉపయోగించుకొని విద్య వైద్య రంగంలో ప్రతి ఒక్కరూ పేరు మధ్యతరగతి కుటుంబాలు మంచిగా సదుపాయాలు కల్పించాలని అప్పుడే భారత రాజ్యాంగ అమలవుతున్నట్టు అని వ్యక్తులు చెబుతు ఈరోజు ఖమ్మం జిల్లా నుండి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సెంటర్ విగ్రహంనుండి యాత్ర ప్రారంభించి నేలకొండపల్లి నుండి శాంతినగర్. పైనంపల్లి చుట్టుపక్కల ఉన్న మారుమూల గ్రామం పల్లెటూర్లకు రాజ్యాంగ పరిరక్షణ సమితి యాత్రను కొనసాగిస్తున్న. చెరువు మాదారం లక్ష్మీపురం సిరిపురం గంధసిరి అంబేద్కర్ ఆశయాలను ప్రజల దృష్టికి ఇంటింటి గడపగడపకు యాత్రను కొనసాగిస్తూ ప్రజలకు పాంప్లెట్లు అందజేస్తూ అంబేద్కర్ గురించి ఓటు అనేది ఎవడబ్బ సొత్తు కాదు మన హక్కు మనకిచ్చిన రాజ్యాంగం మన హక్కుల్ని మనం కాపాడుకుందాం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నా ప్రజలు దళితులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా రాజ్యాంగం గురించి ఆలోచించి రాజ్యాంగం మార్పులు గురించి చట్టాలు లో ఉన్న అన్ని సెక్షన్ఎన్నో తీసుకొచ్చిన మహానుభావుడు మన జాతి ముద్దుబిడ్డ డాక్టర్ భీమ్ రామ్ జి అంబేద్కర్ భారత రాజ్యాంగం కోసం ప్రజలు కోసంమార్పు తీసుకురావాలని రాత్రి పగలు అనే తేడా లేకుండా రాజ్యాంగం గురించి ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపిన మహానుభావుడు మన బాబాసాహెబ్ అంబేద్కర్ కట్టుకున్న భార్య పిల్లల్ని రాజ్యాంగ కోసం ప్రజల కోసం దళిత బహుజన బిడ్డలు



ఏమైపోతారు అని ఆలోచిస్తూ రాజ్యాంగాన్ని తిరగరాసిన మహాను భావుడు మహాకవి మహా మేధావి మహానుభావుడు భారతరత్న డాక్టర్ అంబేద్కర్ తన ప్రాణాల్ని త్యాగం చేసినారు అయినా మనకు ఒక ఆయుధం ఇచ్చి పోయినారు ఆ అయిదమే మన ఓటు హక్కు అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి యాత్రను కొనసాగిస్తున్న రక్షిద్దాం రక్షిద్దాం భారత రాజ్యాంగాన్ని కాపాడుదాం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం జై భీమ్ జై అంబేద్కర్ . ఓటు మన హక్కు అని చెప్పడం జరిగినది అంబేద్కర్ వాది. తెలంగాణఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు

## దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో "ఏఐ, రోబోటిక్స్ మరియు ఇంటెలిజెంట్ ప్రాసెస్ ఆటోమేషన్" పై సెమినార్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 13** ఖమ్మం, బి : దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో "ఏఐ, రోబోటిక్స్ మరియు ఇంటెలిజెంట్ ప్రాసెస్ ఆటోమేషన్" అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఏఐ నిపుణుడు బి. సతీష్ కుమార్ ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు ప్రసంగించారు. తాజా సాంకేతిక పరిణామాలు, కృత్రిమ మేధస్సు ప్రాధాన్యత, రాబోయే కాలంలో రోబోటిక్స్ మరియు ఆటోమేషన్ రంగాలు తీసుకురాబోయే అవకాశాలపై ఆయన విద్యార్థులకు విపులంగా వివరణ ఇచ్చారు. పరిశ్రమల్లో, విద్యారంగంలో, ఆరోగ్యరంగంలో, వ్యాపారాల్లో ఏఐ ఎలా ప్రభావం చూపుతోందో వివరించి, విద్యార్థులు ఈ రంగంలో ప్రావీణ్యం సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ "మా కళాశాలలో విద్యార్థులకు నిత్యం కొత్త విషయాలపై అవగాహన కలిగించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించటం మా ప్రధాన లక్ష్యం. భవిష్యత్ సాంకేతికతలలో విజయం సాధించడానికి ఇలాంటి సెమినార్లు ఎంతో దోహదపడతాయి" అన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చైతన్య , విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానస, రాజ్, నవీన్, పుల్లయతో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం.. రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్

ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం

జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 13** రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో 4746 కేసులను గుర్తించి, ఇప్పటికే 502 కేసులు పరిష్కరించగా, గత లోక్ అదాలత్ లో 19849 కేసులను పరిష్కరించినట్లు ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో 597 కేసుల పరిష్కారం అవనున్నట్లు అన్నారు. భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, భవిష్యత్తులో న్యాయ సేవాధికార సంస్థ సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి బార్ అసోసియేషన్ పూర్తి సహకారం



అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి 19.50 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, పెద్దబోయిన మాధవి, పెద్దబోయిన లక్ష్మణ్ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు. కోర్టుకు హాజరైన కక్షిదారుల సౌకర్యార్థం భోజన, మంచినీటి సౌకర్యాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దేవినేని రాంప్రసాదరావు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, ఎం. కల్పన, టి. మురళీమోహన్, కాసరగడ్డ దీప, బెక్కం రజని, ఏపూరి బిందు ప్రియ, వినుకొండ మాధవి, బి. నాగలక్ష్మి, అఖిల, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్, న్యాయవాదులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి మండలంలో మృతుల కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా...



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 13** పాలేరు నియోజకవర్గంలో ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తున్న మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల చనిపోయిన కుటుంబాలకు తన సొంత నిధుల నుంచి ఆర్థిక సహాయం ఈరోజు అందజేశారు. కూసుమంచి మండలంలో మరణించిన ప్రతి కుటుంబానికి రూ.10,000/- చొప్పున అందజేస్తూ, "బాధలో ఉన్నవారికి భరోసా ఇచ్చే బాధ్యత నాదే," అంటూ తన మనసులోని మమకారాన్ని వెలిబుచ్చారు...ఈ సహాయం మానవతా మన్ననకు మారుపేరుగా నిలుస్తుందని స్థానికులు తెలిపారు. బాధిత కుటుంబాల సభ్యులు మంత్రివర్యుల మనసున్న సేవను అభినందించారు.

## జగిత్యాల నలంద కళాశాలలో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు




**జగిత్యాల ప్రతినిధి, మానేరు సురేష్, సెప్టెంబర్13, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల జిల్లా కేంద్రంలో నలంద డిగ్రీ కళాశాల బీఎస్సీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ మీరంతా జెన్ జెడ్ యువత అని జెన్ జెడ్ యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని నేపాల్ యువత మనకు చూపించారని మీరు కూడా మీ యొక్క తెలివితేటలు ఉత్సాహాన్ని శక్తి యుక్తులను సరియైన దారిలో గనక ఉంచితే ఏదైనా సాధించగలరని మిమ్మల్ని సరియైన దారిలో నడిపించడానికి నలంద కళాశాల ముందుంటుందని మీరు కళాశాల ఇచ్చే కార్యక్రమాలను సూచనలను పాటిస్తూ విద్యార్థులు ప్రపంచానికి ఆదర్శవంతమైన జెన్ జెడ్ యువతగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నవ్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిచే గత సంవత్సరం కార్పోరేట్ ఉద్యోగాలు సాధించిన మరియు క్యాంపస్ సీట్లు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బిఎస్సి విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్




**జగిత్యాల, సెప్టెంబర్ 13, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 3 లక్షల 90 వేల రూపాయల విలువగల సీఎం సహాయనిది చెక్కులను 2025 సెప్టెంబర్13 శనివారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.

## దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో "ఏఐ, రోబోటిక్స్ మరియు ఇంటెలిజెంట్ ప్రాసెస్ ఆటోమేషన్" పై సెమినార్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 13** ఖమ్మం, బి : దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో "ఏఐ, రోబోటిక్స్ మరియు ఇంటెలిజెంట్ ప్రాసెస్ ఆటోమేషన్" అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఏఐ నిపుణుడు బి. సతీష్ కుమార్ ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు ప్రసంగించారు. తాజా సాంకేతిక పరిణామాలు, కృత్రిమ మేధస్సు ప్రాధాన్యత, రాబోయే కాలంలో రోబోటిక్స్ మరియు ఆటోమేషన్ రంగాలు తీసుకురాబోయే అవకాశాలపై ఆయన విద్యార్థులకు విపులంగా వివరణ ఇచ్చారు. పరిశ్రమల్లో, విద్యారంగంలో, ఆరోగ్యరంగంలో, వ్యాపారాల్లో ఏఐ ఎలా ప్రభావం చూపుతోందో వివరించి, విద్యార్థులు ఈ రంగంలో ప్రావీణ్యం సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ "మా కళాశాలలో విద్యార్థులకు నిత్యం కొత్త విషయాలపై అవగాహన కలిగించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించటం మా ప్రధాన లక్ష్యం. భవిష్యత్ సాంకేతికతలలో విజయం సాధించడానికి ఇలాంటి సెమినార్లు ఎంతో దోహదపడతాయి" అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చైతన్య , విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానస, రాజ్, నవీన్, పుల్లయతో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నేడు జగిత్యాల లోకమాత పొచమ్మతల్లి ఆలయంలో అన్నప్రసాద వితరణ



**జగిత్యాల, సెప్టెంబర్13, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణం పూరనిపేట లో కొలువైన ఉన్న శ్రీ లోకమాత పొచమ్మతల్లి దేవాలయం లో గత నెల ఆగస్ట్ లో 20 వ తారీకు నుండి 23 వ తారీకు వరకు జరిగిన 63 వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలో ని మాతలు అమ్మవారికి సమర్పించిన ఒడి బియ్యాన్ని వండి అమ్మవారి దివ్య ప్రసాదంగా 2025 సెప్టెంబర్14 ఆదివారం రోజున ఉదయం12 గం.లకు ప్రారంభం అగును అని ఈ అన్నప్రసాద కార్యక్రమంలో పట్టణ ప్రజలు భక్తులు ప్రతి ఒక్కరు పాల్గొనగలరని ఆలయ కార్యవర్గం తెలిపారు.

## ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ తప్పనిసరిగా ఉండాలి

ఽజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.

**జగిత్యాల ,సెప్టెంబర్ 13, అక్షరరేఖ న్యూస్** పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు,ఇన్వెస్టిగేషన్, చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి,కోర్టులలో నెరస్తులకు శిక్షలు పడేవిధంగా ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. శనివారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో "ఇన్వెస్టిగేషన్ అండ్ బిల్డింగ్ ది కేసు ఫైల్" అంశంలపై పోలీసు అధికారుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర విచారణ,నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉంటుందని అన్నారు. కేసుల దర్యాప్తు ఒక సమగ్ర ప్రక్రియ అని ఎఫ్ఐఆర్ నమోదు నుండి చార్జీషీట్ సిద్ధం చేయడం వరకు ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించడం అత్యంత ముఖ్యమని అన్నారు.కేసు ఫైల్ తయారీలో ఎలాంటి లోపాలు లేకుండా సమగ్రంగా సిద్ధం చేస్తేనే కోర్టులో న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో , నాన్ గ్రేవ్ ,క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో, గంజాయి మరే ఇతర మత్తు పదార్థాల కేసులలో పక్కా ప్రొసీజర్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి త్వరగతిన కోర్టులలో ఛార్జ్ షీట్ దాఖలు




చేయాలని సూచించారు. సాక్ష్యాలను సేకరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీసీటీవీ ఫుటేజీ, డిజిటల్ ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాల ప్రాధాన్యం ,సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేసే పద్ధతులు, కొత్త చట్టాలకు సంబంధించిన ముఖ్య నిబంధనలు, చార్జీషీట్ ఫైల్ను సక్రమంగా సిద్ధం చేసే విధానం, కేసుల దర్యాప్తులో తలెత్తే సవాళ్లు, వాటిని అధిగమించే పద్ధతులపై ఈ యొక్క శిక్షణ కార్యక్రమం లో వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలు దర్యాప్తు విధానంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

## డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నిర్మూలించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా

కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

ఎన్ వి రాకేష్ పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు.




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 13** ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. పట్టణ ప్రాంతలోనే కాదు గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల కళాశాలలో చేరువ వరకు వెళ్లాయంటే యువత , విద్యార్థిలు పెద్ద ఎత్తున బలవుతున్నారని అర్థం చేసుకోవచ్చు. వీటి నియంత్రణకై ప్రభుత్వాలు బాధ్యతగా పనిచేయడం లేదనేది వాస్తవం. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర శివారులోని చర్లపల్లిలో 12 వేల కోట్ల విలువగల డ్రగ్స్ తయారీ కేంద్రం బయటపడడం విస్మయానికి గురిచేసింది. ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి సాక్ష్యం. ఇంటలిజెన్స్ పోలీసులు ఆబ్కారీ శాఖ, ఉన్నత అధికారుల కళ్లుగప్పి వేల్లకోట్ల డ్రగ్స్ వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపిస్తున్న కనీస వాళ్ళపై ఏమాత్రం విచారణ చేయకుండా వదిలేశారు. అంటే డ్రగ్స్ మాఫియాకి లేదా పాలకవర్గాలకు ఉన్నత అధికారులకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా ? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యువత భవిష్యత్తుని కాపాల్సిన పాలకవర్గాలు, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకుండా బీరు బ్రాందీ వైన్ షాపులకు పర్మిషన్ ఇస్తూ వ్యాపారులకు మేలు చేసి యువతకు నష్టం చేసే ప్రకియను ప్రభుత్వం చేస్తున్నది. దిన్ని సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. అందుకని రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాల నిర్మూలనకై యువత ,విద్యార్థులు అవగాహన కల్పించాలి. వాటి సరఫరా చేస్తున్న మూటలపై కఠిన చర్యలు తీసుకోవాలి. వాటి నియంత్రణకై ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. అదే విధంగా పదేళ్ల కెసిఆర్ పాలనలో ఏదైతే నిరుద్యోగ సమస్య వెంటాడిందో నేటికీ అదే సమస్యతో యువతీ యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోయారు. లక్షలు పెట్టి చదివి హొటలలో పనిచేసి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ అనేక ఇబ్బందులు పడుతున్న వాళ్లకు కనీసమైన నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం నిరుద్యోగ యువతను పట్టించుకోకపోవడం దుర్మార్గం. 40 ఏళ్ల వయసున్న యువకులు ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతుంటే ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం మొద్దు నిద్ర విడటం లేదు. పైగా గ్రూప్ - 1 పరీక్ష మళ్ళీ నిర్వహించాలని కోర్టు మొటికాయలు వేయడమంటే ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో కూడా లోపాలు ఉన్నావనేది స్పష్టంగా అర్థం అవుతున్నది. అందుకని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలను నియంత్రించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉద్యగాలు రాలేదని ఉపాధి లేదని యువకులు మానసిక క్షోభకు గురై డ్రగ్స్ గంజాయిలకు అలవాటుపడి అనేక అఘహిత్యలకు పాల్పడటం కూడా జరగొచ్చు. కావున ఉపాధి అవకాశాలు కల్పిస్తే డ్రగ్స్ గంజాయికి యువత దూరమై, ఉపాధి కోసం ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నం చేస్తారు. యువత భవిష్యత్తుని పాడుచేస్తున్న డ్రగ్స్ గంజాయి నిర్మూలన చెయ్యాలి. నిరుద్యోగ యువతకు ఉద్యోగ - ఉపాధి అవకాశాలు కల్పించాలి. లేని యడల ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వానికీ హెచ్చరిక చేశారు. ఈ సమావేశంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ సింగ్ సహాయ కార్యదర్శి జిక్కుల భరత్, రాపోలు కృష్ణ ఉపాధ్యక్షులు సిహెచ్ ధరణ్ కృష్ణ నాయకులు గోడ్డెటి అశోక్ ఇస్లావత్ రమేష్ పాల్గొన్నారు

## సాధన డిగ్రీ మరియు వివేకానంద జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలి

శాన్వీ డిఫెన్స్ చైర్మన్ ఎర్రంశెట్టి మునీందర్







**అక్షర రేఖ సుల్తానాబాద్ /పెద్దపల్లి, సెప్టెంబర్ 13 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్)** పట్టణంలోని సాధన డిగ్రీ కళాశాల మరియు వివేకానంద జూనియర్ కళాశాలలో నూతన విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ పార్టీని వైభవంగా నిర్వహించారు. మొదటి సంవత్సరంలో అడుగుపెట్టిన విద్యార్థులకు సీనియర్లు పూలమాలలు వేసి, ఆశీర్వచనాలు అందించి ఉత్సాహపరిచారు. కళాశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాలతో జరిగిన ఈ కార్యక్రమానికి వివేకానంద విద్యాసంస్థల చైర్మన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్, సాధన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎర్రంశెట్టి మునీందర్, వివేకానంద విద్యాసంస్థల డైరెక్టర్లు ఉమారాణి, రవీందర్, వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్, వైస్ ప్రిన్సిపాల్ రజిత తదితరులు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శాన్వి డిఫెన్స్ అకాడమీ చైర్మన్ ఎర్రంశెట్టి మునీందర్ మాట్లాడుతూ "విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలి. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి. సాధన డిగ్రీ, వివేకానంద కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కరీంనగర్ శాన్వి అకాడమీలో ఉచిత శిక్షణ అందించనున్నాం. దీని ద్వారా విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించే అవకాశాలు పెరుగుతాయి" అని తెలిపారు. తరువాత మాట్లాడిన కళాశాల ప్రతినిధులు విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవడమే కాకుండా నైతిక విలువలను పాటిస్తూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొని బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చి అందర్నీ అలరించారు. పాటలు, నృత్యాలు, స్కిట్స్‌తో వేదిక రసవత్తరంగా మారింది. సీనియర్లు కొత్తవారికి స్నేహపూర్వకంగా స్వాగతం పలికిన తీరు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. అంతకుముందు కళాశాల యాజమాన్యం రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించింది. వారికి అభినందనలు తెలుపుతూ విద్యార్థులు కరతాళ ధ్వనులతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు విశేషంగా పాల్గొని విజయవంతం చేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నిర్వహిస్తున్న శ్రీ చైతన్య హైస్కూల్ యాజమాన్యం

**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 13 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆర్ఎఫ్ సిఎల్, ఎన్టీపీసీ టౌన్షిప్‌లో ఉన్న శ్రీ చైతన్య హైస్కూల్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రెండవ శనివారం అన్ని పాఠశాలలకు తప్పనిసరి సెలవు ఇవ్వాలనే తెలంగాణ రాష్ట్ర విద్యా హక్కు చట్టం ప్రకారం స్పష్టమైన నిబంధనలున్నా, మాకు ఆ నిబంధనలు వర్తించవు అంటూ స్కూల్ యాజమాన్యం తరచూ విద్యార్థులను తరగతులకు హాజరు చేయడం తల్లిదండ్రుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. ఈ సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య విద్యా శాఖ అధికారులు స్కూల్‌పై ఇంతవరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తోంది. గతంలో వచ్చిన ఫిర్యాదులపై ఎంఈఓ విచారణ జరిపి డీఈఓకు పంపినా ఇప్పటివరకు చర్యలు







లేకపోవడం దీనికి నిదర్శనం. మార్కులు, ర్యాంకుల పేరిట సెలవు దినాల్లో కూడా విద్యార్థులను తరగతులకు హాజరు చేయించడం దారుణం అని విమర్శించారు. అలాగే, గతంలో కూడా స్కూల్ ఇన్‌చార్జిల మధ్య విభేదాలు, టీచర్లపై అనుచిత ప్రవర్తన, విద్యార్థుల్లో తారతమ్యాలు వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం వలన ఇప్పుడు కూడా అదే పరిస్థితులు పునరావృతమవుతున్నాయని ఆయన తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపి, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం" అని డివైఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.

## ఔషధం ఇవ్వడం కాదు విశ్వాసాన్ని నింపడం

రోగి కౌన్సిలింగ్‌లో ఫార్మాసిస్టు పాత్ర అత్యంత కీలకం.



**జగిత్యాల, సెప్టెంబర్ 13, అక్షరరేఖ న్యూస్** ఔషధం అంటే ప్రాణరక్షణ దాన్ని రోగి చేతికి అందించడం అంటే కేవలం మాత్రలు సిరపులు ఇచ్చేయడం కాదు ఆ మనిషి జీవితానికి ఆశ నింపడం ఈ పవిత్రమైన బాధ్యతను ఎవరూ తేలికగా తీసుకోరాదని జాతీయ అధ్యక్షులు, డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ జి. కోటేశ్వరరావు తెలిపారు "ప్రతి ప్రిస్క్రిప్షన్ వెనుక ఒక వైద్యుని లోతైన పరిశీలన, రోగి శరీర నిర్మాణాన్ని అర్థం చేసుకున్న శాస్త్రీయ విధానం దాగి ఉంటుంది. ఫార్మాసిస్టు ఆ ఆలోచనను రోగికి సురక్షితంగా అందించే వారసుడు. కానీ రోగికి ఔషధం ఎప్పుడు వాడాలి? ఎంత మోతాదులో వాడాలి? నీటితో తాగాలా లేక వేరే ద్రవాలతో తీసుకోవచ్చా? వంటి వివరాలు చెప్పకపోతే, మందు ప్రయోజనం రాకపోవడమే కాకుండా ప్రాణాలకు ప్రమాదం తలెత్తే అవకాశం ఉంది" అని తను స్పష్టం చేశారు. రోగి వయస్సు, ఆరోగ్య స్థితి, ఇప్పటికే వాడుతున్న ఇతర మందుల ప్రభావం ఇవన్నీ గమనించకుండా ఔషధం ఇవ్వడం అంటే చీకటిలో బాణం విసరడం లాంటిదని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఫార్మాసిస్టు అనేవారు కేవలం మందులు ఇచ్చే వ్యక్తి కాదు రోగికి నమ్మకాన్ని నింపే వ్యక్తి రోగి తన సమస్యలు చెప్పుకునే స్నేహితుడు సలహాలు అందించే మార్గదర్శి రోగి సరిగా పాటించినప్పుడు మాత్రమే చికిత్స విజయవంతం అవుతుంది అందుకే కౌన్సిలింగ్ అనేది ఔషధం కన్నా గొప్పది" అని ఆయన పేర్కొన్నారు సమాజానికి ఒక పిలుపునిస్తూ ఆయన అన్నారు ఫార్మాసిస్టు బాధ్యతను తేలికగా తీసుకుంటే అది కేవలం నిర్లక్ష్యం కాదు అది ప్రాణహానికీ కారణం అవుతుంది రోగి ప్రాణాల కోసం ప్రతి మాట ప్రతి సూచన పవిత్రమైనదే. ఔషధం ఇవ్వడం అనేది ఉద్యోగం కాదు అది ఒక మానవసేవ. ఫార్మాసిస్టులు ఎప్పటికీ తమ పాత్రను మరిచి పోకూడదు. రోగి నమ్మకం ఫార్మాసిస్టు చేతుల్లో ఉందని గుర్తించాలి


## జగిత్యాల వాసవి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆర్య వైశ్య ఉపాధ్యాయలకు సన్మానం





**జగిత్యాల,సెప్టెంబర్ 13, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లో 2025 సెప్టెంబర్ 13 శనివారం రోజున కొత్త సురేష్ ఫంక్షన్ హాల్ లో శ్రీ వాసవి ట్రస్ట్ జగిత్యాల వారీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యాయ ఉత్సవ్ కార్యక్రమం ను ఘనంగా గురువులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు వాసవి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గురువులను ఘనంగా సన్మానించారు. వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ వైశ్యులు కేవలం వ్యాపారం చేసుకోవడమే కాదు రాజకీయాల్లోకి వచ్చి వైశ్య జాతిని ముందంజలో నిలపాలని అని అన్నారు. ఈ వాసవి ట్రస్ట్ చైర్మన్ పబ్బ శ్రీనివాస్, కన్వీనర్లు కొత్త సునీల్, నూనె శ్రీనివాస్, చెట్ల పవన్, గుండా కార్తీక్, కాసం రాజశేఖర్, జగిత్యాల జిల్లా మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి, మెట్పల్లి పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు,ఆర్యవైశ్య సత్రం చైర్మన్ బుస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## మార్క్సిస్ట్ పార్టీ మేధావి పోరాట బాటల్లో పోలికేక నువ్వు ఉద్యమ బాటల్లో అలుపెరుగని వీరుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి అందుకో మా విప్లవ జోహార్లు

**అక్షర్ రేఖ ప్రతినిధి.యాచారం సెప్టెంబర్ 13 .9 .2025** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో చింతుల్ల గ్రామంలో ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏ చూరి గారి ప్రథమ వర్ధంతి ఘనంగా జరపడం జరిగింది ఈరోజు ప్రపంచ కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి గారి వర్ధంతి సభ శాఖ కార్యదర్శి ఎంబి భగత్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎం జె వినోద్ కుమార్ మాట్లాడుతూ దేశంలో కష్టజీవుల రాజ్యం కోసం సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన వీరుడని కొనియాడారు. కార్మిక కర్షక వర్గాల కోసం వాళ్ళ హక్కుల కోసం ప్రజాక్షేత్రంలో పోరాడటంతో పాటు చట్టసభల్లో హక్కుల కోసం గలమెత్తిన ఉద్యమ కిరటం అని అన్నారు. ఆయన అందించిన స్ఫూర్తితో కార్మికులు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తానని అన్నారు. దేశ రక్షణ కోసం రాజ్యాంగాన్ని కాపాడడం కోసం రక్షణగా నిలిచాడు రాజ్యమేలుతున్న పాలకుల ఎత్తులను చిత్తు చేసేవాడు మతోన్మాదులు ఈ దేశాన్ని పెద్ద ప్రమాదమని అన్నారు అంబానీ ఆదానిలకు అందినంత దోశ పెడుతున్నారు ప్రభుత్వ ఆస్తులను పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారు . డీజిల్





పెట్రోల్ నిత్యవసర సరుకుల ధరలు నిత్యం పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్నారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబి భగత్ శాఖ కార్యదర్శి పార్టీ సభ్యులు ఎం కుమార్ మస్కు రవీందర్ బి. భూషణ్. కుమార్ యాదగిరి . ఎన్ రవికుమార్ అనిల్ వంశి ఏ సురేష్ చింటూ తదితరు పాల్గొన్నారు

# తప్పు చేసిన వాడు తప్పించుకోలేడు భగవద్గీత బోధనలోని న్యాయం


**జగిత్యాల, సెప్టెంబర్ 13,అక్షరరేఖ న్యూస్** సనాతన ధర్మం ఎప్పటినుంచో ఒక శాశ్వత సత్యాన్ని ప్రతిధ్వనిస్తోంది మనిషి చేసిన ప్రతిపని లెక్క తప్పక ఉంటుంది వేదాలు ఉపనిషత్తులు భగవద్గీత అన్నీ చెబుతున్నది ఒక్కటే "యథా కర్మ యథా శ్రుతం" అంటే యథావిధంగా కర్మ చేసినవాడు దాని ఫలితాన్ని తప్పక అనుభవించాలి. భగవద్గీత (అధ్యాయం 4:17)లో శ్రీకృష్ణుడు స్పష్టంగాచెబుతున్నాడు "కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః? అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః?" అంటే కర్మల మార్గం అత్యంత గంభీరమైనది ఏ పని చేసినా అది మరచిపోబడదు, దానికి తగ్గ ఫలితాన్ని మనిషి అనుభవించక తప్పదు మరియు గీత (18:11)లో: న హి దేహభృతా శక్యం త్యక్తుంకర్మాణ్యశేషతః అని చెప్పబడింది అంటే శరీరం కలిగిన మనిషి కర్మ చేయకుండా ఉండలేడు కాబట్టి కర్మల ఫలితాన్ని కూడా తప్పించుకోలేడువేదాలు కూడా ఇదేచెబుతున్నాయి. ఋణానృత్యా పశుమానుభవేత్ చేసిన పాపం, చేసిన తప్పు, దొంగతనం, మోసం ఏదైనావెంటనేబయటపడకపోయినా దానికి గణన తప్పక జరుగుతుంది యమధర్మరాజు దృష్టిలో ఏ తప్పూ చిన్నది కాదు ఏ పుణ్యమూ వృధా కాదు ఇది నేటి యువతకు గొప్ప పాఠం ఆధునిక యుగంలో చాలామంది వెంటనే ఫలితం కనిపించకపోతే పాపాన్ని చిన్నచూపు చూస్తున్నారు కానీ సనాతన శాస్త్రాలు స్పష్టంగా చెబుతున్నాయి శిక్ష ఆలస్యమవుతుంది కానీ తప్పదు అదే విధంగా పుణ్యఫలమూ తప్పక వస్తుంది భారతీయ సంస్కృతి సత్యం, ధర్మం, కరుణ, దయ అనే పునాదులపై నిలిచి ఉంది మనపురాణాల్లోహరిశ్చంద్రుడు, యుధిష్ఠిరుడు, రాముడు లాంటి మహానుభావులు ధర్మాన్ని కాపాడినవారు వారు చెప్పిన బాటలో నడిస్తే మాత్రమే జీవితం పవిత్రమవుతుంది, దేశం శక్తివంతమవుతుంది. ప్రపంచీకరణ యుగంలో సంస్కృతిని కాపాడటం అంటే కేవలం పండుగలు జరుపుకోవడం కాదు, వాటి వెనుక ఉన్న శాస్త్రబోధనలను జీవనంలో ఆచరించడం.



భగవద్గీత చెప్పినట్లు ధర్మాన్ని పాటించే వారు, సత్యాన్ని నిలబెట్టే వారు, చేసిన తప్పుకు ఫలితాన్ని తప్పక అనుభవించాల్సి ఉంటుందని గమనించే వారు మాత్రమే నిజమైన వారసత్వాన్ని నిలబెడతారు అందువల్ల నేటి తరానికి ఒకే సందేశం తప్పు చేసిన వాడు తప్పించుకోలేడు శిక్ష ఆలస్యమవుతుంది కానీ తప్పదు మంచిని ఆచరించు సత్యాన్ని నిలబెట్టు, కరుణ చూపు, ధర్మాన్ని కాపాడు. ఇవే భగవద్గీత బోధనలు, ఇవే సనాతన ధర్మ పునాదులు, ఇవే హిందూ సమాజ రక్షణకు ఆధారాలు. ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్ అధ్యక్షులు, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్రం. ట్రెజరర్, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్రం.

# నేడు టౌన్ 3 సెక్షన్ జగిత్యాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల, సెప్టెంబర్13, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణం లో 2025 సెప్టెంబర్14 ఆదివారం రోజున ఉదయం 9:30 నుండి11:30 వరకు జగిత్యాల టౌన్-3 సెక్షన్ పరిధిలోని భవానినగర్ బుడుగజంగాలకాలని, అయ్యప్పగుడి, శాంతినగర్, పద్మనాయక దగ్గర, కరీంనగర్ డైరీ , కరీంనగర్ రోడ్ ఏరియా, నర్సింగాపూర్ రోడ్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఏరియాలో 11 కేవి డైరీ ఫీడర్ పైన చెట్ల కొమ్మలు తొలగించుట ఉండటం మూలంగా విద్యుత్ సహకరించగలరు అని కె.గంగారాం జగిత్యాల




డివిజనల్ ఇంజినీర్ విద్యుత్ శాఖ వారు తెలిపారు

## ఈరోజున కార్మిక, మైనింగ్ శాఖ మంత్రివర్యులు డా. జి. వివేక్ వెంకటస్వామి పర్యటన వివరాలు

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 13** 1)ఉ:9.గం. చెన్నూర్ మున్సిపాలిటీలోని 14వ వార్డ్ (అధర్శనగర్) .రమేష్ ఇంటి నుండి పాళోజి సత్యం ఇంటి వరకు సీసీ రోడ్ పనులకు భూమిపూజా చేయనున్నారు 2)ఉ:9.30.గం.చెన్నూర్ లోని జలాల్ పెట్రోల్ బంక్ ముందు ఉన్న ఈద్గా వద్ద భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు 3)ఉ:10.గం.చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెన్నూర్ మండల్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు 4)మ:3.30.గం.భీమారం లోని మత్స్యశాఖ భవన్ లో ( పోలీస్ స్టేషన్ ఎదురుగా) నూతన మహిళ సొసైటీ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయనున్నారు 5)సా:4.గం. మంచిర్యాల లోని పద్మావతి గార్డెన్స్ లో స్నేహ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జననీ తనయ నృత్య వైభవం ( కూచిపూడి నృత్య ప్రదర్శన)కార్యక్రమంలో ముఖ్య అతిగా గడ్డం వెంకట వివేక స్వామి తెలంగాణ కార్మిక శాఖ మంత్రివర్యులు గనుల శాఖ మంత్రి ఆహ్వానించినారు ఇలాంటి ఎన్నో మంచి పనులు చేయాలని విజయవంతంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కొప్పుల రామారావు కంగ్రాజులేషన్ సార్ ఆల్ ది బెస్ట్



## బి ఎన్ ఆర్ కే ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**రఘునాథపల్లి/ అక్షర రేఖ) సెప్టెంబర్13** టిబిఎన్ఆర్ కేస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్ర అన్న పిలుపు మేరకు జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలం లక్ష్మీ తండ గ్రామం లో ఉచిత పరీక్షలు నిర్వహించడానికి, ఆ గ్రామానికి డాక్టర్లు వచ్చినారు ప్రతి కార్మికునికి లేబర్ కార్డు ఉన్నవాళ్లకు పరీక్ష చేస్తామని ఫోన్ చేసి మూడుబాటిల రక్తం తీసుకొని 50 రకాల పరీక్షలు చేస్తామని ఆ కార్మికులను రమ్మని అనగా గ్రామ కమిటీ అడ్డుకున్నారు. పరీక్షల పేరు మీద వెల్ఫేర్ బోర్డు నుండి 1000 కోట్ల రూపాయలుకుంభకోణం చేస్తున్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలు ఆపకపోతే మంత్రుల దిష్టిబొమ్మలు కాలు పెడతాం ఒక కార్మికునికి పరీక్ష చేస్తే బోర్డు నుండి 3500 నుండి 4000 రూపాయలు తీసుకుంటున్నారు. ఉచిత పరీక్ష లాభమని కార్మిక శాఖ మంత్రి కి వినతిపత్రం ఇచ్చినం లేబర్ కమిషనర్కి ఇచ్చిన అసిస్టెంట్ కమిషనర్ కి ఇచ్చిన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయినాం ఇన్ని చేసినా పరీక్షలు ఆపకపోతే ఏ ఊర్లోకి వచ్చిన కార్మికులు తిరగబడి పరీక్షలు చేయకుండా ఆపుతాం, ఒక కార్మికుల దగ్గర మూడు బాటిల్ రక్తం తీస్తున్నారు రక్తం అమ్ముకుంటున్న కేంద్ర రాష్ట్ర గవర్నమెంట్ తక్షణమే పరీక్షలు ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మికులు ఆందోళన చేస్తావని డిమాండ్ చేస్తున్నాం ఈరోజు కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య, మాట్లాడుతూ పరీక్షలు చేస్తున్న డాక్టర్లను వాపస్ పంపడం జరిగింది. లక్ష్మీ తండ జై భీమ్ సంఘం గ్రామ ప్రధాన కార్యదర్శి భానో త్ మహేందర్కార్యదర్శి బానోతు లింగం కోశాధికారి ధరవత్ మహేందర్ గ్రామ గౌరవ అధ్యక్షులు బానోతు కాలు రామ్ నాయక్ గౌరవ అధ్యక్షులు బదావత్ మోహన్, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## సమాజ భద్రత మనందరి బాధ్యత గోదావరిఖని ఏసీపీ మడత రమేష్

ప్రతి కాలనీ భద్రత కోసం సీసీ కెమెరాలు తప్పనిసరి

చట్టవ్యతిరేక కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాలి

**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 13 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** మనకెందుకులే అనకుండా ప్రతి ఒక్కరూ సమాజ భద్రతలో తమవంతు బాధ్యతగా వ్యవహరించాలి అని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్ ఆదేశాల మేరకు శనివారం రాం నగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, కృష్ణ, లెనిన్ నగర్ తదితర ప్రాంతాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఏసీపీ పర్యవేక్షణలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో 80 మంది సిబ్బందితో 8 టీమ్‌లు ఏర్పాటు చేసి ఆకస్మిక సోదాలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులను చెక్ చేసి, పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి జరిమానాలు విధించారు. కూలి పనుల కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి నివసిస్తున్నవారి పూర్తి వివరాలు, ఆధార్, కుటుంబ సమాచారాన్ని గృహ యజమానులు తప్పనిసరిగా తెలుసుకోవాలని ఏసీపీ సూచించారు. గంజాయి విక్రయాలు, రవాణా, వినియోగంపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచేందుకు తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కోరారు. త్రిబుల్ రైడింగ్, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వంటి తప్పిదాలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ఇలాంటి సందర్భాల్లో వాహన యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా, వెబ్‌సైట్ల ద్వారా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో రామగుండం సైబర్ పోలీస్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి కాలనీల భద్రత కోసం స్థానికులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసులకు సహకరించాలని కోరారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతాం అని ఏసీపీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఎస్సైలు రమేష్, భూమేష్, అనూష, టీజీఎస్పీ ఎస్సైలు నవీన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





## సురవరం సుధాకర్ రెడ్డి గారి సంస్మరణ సభ

పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 13** ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



# పదవి పోతుందనే భయంతోనే ఫిరయింపు శాసన సభ్యులు అబద్దాలు ఆడుతున్నారు

జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.

**జగిత్యాల,సెప్టెంబర్ 13,అక్షరరేఖ న్యూస్** జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణి నాయకులతో కలిసి 2025 సెప్టెంబర్13 శనివారం రోజున మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా మాజీ తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంతసురేష్.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాప భీతి కాదు పదవి పోతుందనే భయంతోనే ఫిరయింపు ఎమ్మెల్యే లుఅబద్దాలుఆడు తున్నారుకేటీఆర్ ఎమ్మెల్యేల చోరి అంటూ లో పెట్టిన పోస్ట్ పై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి రాజ్యంగం పట్టుకొని ప్రజాస్వామ్యం అంటూ రాహుల్ గాంధీదేశంలోతిరగడంకాదుతెలంగాణ లో తిరగలి రాజీవ్ గాంధీ ఆకాంక్షలకి రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తుంటే సోనియా, రాహుల్ మౌనం వహించడం దుర్మార్గం గాంధీలా పార్టీలో గాడ్సే లాగ రేవంత్ రెడ్డి పాలన ఉందిఅభివృద్ధి ముసుగులో ఫిరయింపులకు దారి తెరిచారు. నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచారు. అనర్హత నీడలో అంతులేని భయంతో అబద్దలతో ఫిరాయింపు ఎమ్మెల్యే లు కాలం గడుపుతున్నారు.నిజం ఎప్పటికి దాగదు. ఎన్నటికో ఒకనాడు పాపం పండక మానదు.పదవి గండం రాగానే బీఆరెస్ లో ఉన్నామని బుకయిస్తున్నారు.పార్టీ మారి ప్రజలకు చేసిన సంక్షేమమేంటో, ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏంటో, తెచ్చిన నిధులు ఎన్నో శ్వేత పత్రం విడుదల చెయ్యాలి. ఫిరాయింపు ఎమ్మెల్యే ల విషయంలో స్పీకర్ తన నైతికతచిత్తశుద్ధినికాపాడుకోవాలి. స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీ మారి, తాము పార్టీ మారలేదు, అభివృద్ధి కోసం ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నాం అని మాట్లాడ్డం విడ్డురం.అన్ని నియోజకవర్గం లను ఒకేలా చూడడం ప్రభుత్వం బాధ్యతఆ మాత్రం అయినా అటు ప్రభుత్వం కు, ఇటు పార్టీ ఎమ్మెల్యే లకు తెలియకపోవడం విచారకరం అభివృద్ధి నిరంతర ప్రక్రియ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన చెయ్యాల్సిందే.అలాంటప్పుడు పార్టీ మారడం వెనుక దురుద్దేశం తప్ప, అభివృద్ధి ఆలోచన ఎక్కడ ఉంది? అర్ధరాత్రి దొంగల్లా పార్టీ మారి నేను పార్టీ మారలేదని, ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నాని బుకయించడం ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదు.స్థానిక ఎమ్మెల్యే పార్టీ మారారాని, స్థానిక కాంగ్రెస్ నేతలు గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం చేశారు.దేశం మొత్తం ఫిరయింపు ఎమ్మెల్యే ల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బంది చూసింది.అయినా దేవుని కండువా, మీటింగ్ లో పాడి కౌశిక్ రెడ్డి లోకల్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ని నీలాదీస్తే నేను కాంగ్రెస్ లోనే ఉన్న మాట్లాడాడు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకుంటామన్నాడు. ఇంకా కూడా అతను ప్రభుత్వం తో పనిచేస్తున్న అని బుకయిస్తున్నాడు. రాజ్యాంగం



పై దేశ అత్యున్నత న్యాయస్థానం పై పూర్తిగా విశ్వాసం ఉంది. న్యాయం గెలుస్తుందని విశ్వసిస్తున్నాం.ప్రజ క్షేత్రంలో ఫిరయింపు ఎమ్మెల్యే లకు గుణపాఠం తప్పదు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ అర్బన్ రాయికల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ బర్కం మల్లేష్ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ సీనియర్ నాయకులు సాగి సత్యం రావు ఐయిల్నేని వెంకటేశ్వర్ రావు చింత గంగాధర్ ప్రసాద్ మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ ఎల్లా రాజన్న గంగారం లక్ష్మణ్ రావు నాయకులు నక్క గంగాధర్ కిషోర్ అనంతుల గంగారెడ్డి అనురాధ సాగర్ రావు హరీష్ సన్నిత్ రావు గాజుల శ్రీనివాస్ జూనెద్ గంగిపిల్లి వేణు మాధవ్ ప్రణయ్ భగవాన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా షీ టీమ్స్

మహిళ రక్షణ మా ప్రధాన లక్ష్యం

డీసీపీ ఎ. భాస్కర్, ఐపీఎస్

**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 13 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** మహిళల రక్షణే మా ప్రధాన లక్ష్యం అని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్, ఐపీఎస్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం షీ టీమ్స్, మహిళా పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి, పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. మంచిర్యాల జోన్ పరిధిలో ఈ సంవత్సరం ఆగస్టు వరకు 114 ఫిర్యాదులు అందగా, వాటిలో 18 క్రిమినల్ కేసులు, 07 పెట్టికేసులు నమోదు కాగా, 89 మందికి కౌన్సెలింగ్ మరియు వార్నింగ్ ఇచ్చినట్లు షీ టీమ్స్ వివరించారు. మొత్తం 81 మంది పోకిరీలు పట్టుబడినట్లు తెలిపారు. బాధిత మహిళలకు ఎల్లప్పుడూ పోలీసులు అండగా ఉంటారని డీసీపీ భరోసా కల్పించారు. డీసీపీ సూచనల ప్రకారం షీ టీమ్స్ ప్రతీరోజు హాట్‌స్పాట్స్ (స్కూళ్ళు, కళాశాలలు, బస్‌స్టాండ్లు, ప్రధాన కూడళ్లు)ను సందర్శించి ఈవ్‌టీజర్లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకునేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్నాయి. అదేవిధంగా మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలలలో నిర్వహించాలని ఆదేశించారు. మహిళా హాస్టల్స్, ఉమెన్ వర్కింగ్ హాస్టల్స్‌ను సందర్శించి సీసీ కెమెరాలు, సెక్యూరిటీ గార్డులు, ఒక మహిళా ఇన్‌చార్జి తప్పనిసరిగా ఉండేలా సేకరించాలని ఆదేశించారు. బాధిత మహిళలు లేదా బాలికలకు మెడికల్ సాయం, కౌన్సిలింగ్, లీగల్ అడ్వైజ్ ఎప్పుడూ అందుబాటులో ఉండాలని డీసీపీ సూచించారు. బాధితులు ఫిర్యాదు చేసిన సమయం నుండి వారి మానసిక, విద్యా పరిస్థితులపై క్రమం తప్పకుండా శ్రద్ధ పెట్టాలని చెప్పారు. పిల్లలకు సంబంధించిన పోర్న్ వీడియోలు, రేప్, గ్యాంగ్ రేప్ వీడియోలను డౌన్‌లోడ్ చేయడం, షేర్ చేయడం, స్టోర్ చేయడం ఐటీ యాక్ట్ సెక్షన్ 67బీ, పోక్సో చట్టం సెక్షన్ శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని తెలిపారు. మహిళలకు డీసీపీ సూచనలు మహిళలు, విద్యార్థినీలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలిసిన వారే ఎక్కువ వేధింపులకు పాల్పడే అవకాశం ఉంటుందని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. "వేధింపులకు



సంప్రదించండి. మీ వివరాలు గోప్యంగానే ఉంచబడతాయి" అని భరోసా కల్పించారు. ఫిర్యాదు చేయవలసిన నంబర్లు: రామగుండం షీ టీమ్ వాట్సాప్ : మంచిర్యాల షీ టీమ్ : ఎమర్జెన్సీ నంబర్ : 100 ఈ సమావేశంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ షీ టీమ్ ఇన్‌చార్జి మహిళా ఎస్సై ఉషారాణి, హైమ, భరోసా సెంటర్ సిబ్బంది, షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్‌కు చెక్

ఐఎంఏ , గైనకాలజీ అసోసియేషన్ జగిత్యాల



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్13, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలో ఐఎంఏ హాల్ లో జరిగిన కార్యక్రమంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణను వ్యాక్సిన్ తో చెక్ పెట్టవచ్చని, వ్యాక్సిన్ ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేద్దామని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పిలుపునిచ్చారు.జగిత్యాల ఐఎంఏ హాల్ లో ఐఎంఏ జగిత్యాల , గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించారు.హెచ్ పి వి వ్యాక్సిన్ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పేర్కొన్నారు. దేశంలో క్యాన్సర్ మరణాలు రోజు రోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని గైనకాలజీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి శ్రీలత పేర్కొన్నారు. 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు. జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతి నెల రెండవ శనివారం రోజున సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు దాన్ని వినియోగించుకోవాలని ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి కోరారు. జగిత్యాల పట్టణ ప్రజల చైతన్యంతో శనివారం రోజు జరిగిన వ్యాక్సినేషన్ లో 59 మంది బాలికలు, మహిళలు వ్యాక్సినేషన్ చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డా హేమంత్, ప్రధాన కార్యదర్శి డా ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి , గైనకాలజీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా శ్రీలత, కోశాధికారి డా సుధీర్ కుమార్, డా వోడ్నాల రజిత, –డా స్వరూప ఐ ఎం ఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వోడ్నాల రజిత, డాక్టర్ స్వరూప, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక పీడిత జన స్వరం సురవరం

–సుధాకర్రెడ్డి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు: కూనంనేని

–ఉద్యమ గొంతుక మూగబోయింది.

–సంస్మరణ సభలో వక్తలు

–సుధాకర్ రెడ్డికి ఘన నివాళి

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 13** ఖమ్మం 60 సంవత్సరాల ప్రజా జీవితంలో సురవరం శ్రామిక, పీడిత జన గొంతుకగా పనిచేశారని ఆయన మరణం ప్రజా –ఉద్యమాలకు తీరనిలోటని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజ ల కోసం తుదిశ్వాస వరకు పోరాడిన ఒక నికార్సయిన కమ్యూనిస్టుగా సుధాకర్రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు, మాజీ ఎంపి సురవరం సుధాకర్రెడ్డి సంస్మరణ సభ శనివారం స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగింది. సభకు ముందు సురవరం చిత్ర పటానికి వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అభ్యుదయ వాదులు పూలమాలలు వేసి –నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమ గొంతుకగా సుధాకర్ రెడ్డి పనిచేశారని ఆయన మరణం యావత్ కమ్యూనిస్టు ఉద్యమానికి, పేద ప్రజలకు తీరని లోటన్నారు. ప్రజల కోసమే –జీవించిన ఆయన ఎందరికో ఆదర్శమని ఆయన జీవితం ఓ చరిత్ర అయితే ఆయన మరణం ఒక చారిత్రిక ఘట్టమని ఆయన తెలిపారు. –జననం, మరణం సహాజమే అయినా జీవించి ఉన్న కాలంలో ఎవరి పక్షాన పని చేశాం ఎవరి కోసం పనిచేశామన్నది ప్రధానమని ప్రజల కోసం సామాజిక చైతన్యం కోసం పని చేసి మరణించిన వారు ప్రజల హృదయాలలో జీవించి ఉంటారన్నారు. మతానికి, సైన్సుక్కు ప్రాంతీయ బేధం –లేనట్లే కమ్యూనిజానికి ప్రాంతీయత లేదన్నారు. కమ్యూనిజం ఒక చారిత్రిక అవసరమైందని విడిపోయి బలహీనపడిన మళ్లీ ఐక్యతతో –బలపడతామని కూనంనేని పిలుపునిచ్చారు. సంఘటిత, అసంఘటిత



రంగాల్లోనూ లక్ష లాది మంది కమ్యూనిస్టు అభిమానులు ఉన్నారని –అలాగే సమాజంలో అట్టడుగు వర్గాల్లో సైతం కమ్యూనిస్టుల పట్ల ఆదరణ తగ్గలేదని ఆయన తెలిపారు. వీరందరిని ఏకతాటిపైకి తెచ్చి కార్యోన్ముఖులను చేయడమే సుధాకర్రెడ్డి లాంటి అమరులకు మనమిచ్చే నివాళి అన్నారు. చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, "సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్రెడ్డి లాంటి వారు నిబద్ధతకు, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని వారు చూపిన బాట –ఆదర్శనీయమన్నారు. వంద సంవత్సరాల కమ్యూనిస్టు ఉద్యమ ఘట్టాన్ని నేటి తరానికి వివరిస్తూ భవిష్యత్తులో బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణాల కోసం డిసెంబర్ 26న ఖమ్మంలో శత వసంత ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు కూనంనేని తెలిపారు. లక్షలాది మందితో ఖమ్మం –నగరం ఎరుపెక్కనుందని మరో చారిత్రిక ఘట్టానికి ఖమ్మం వేదిక కానుందని కూనంనేని తెలిపారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ లాంటి మతశక్తులు చరిత్రహీనులు తమ ఫాసిస్టు విధానాలతో ప్రజలను వంచిస్తున్నారని ఆరోపించారు. గాంధీని, గాడ్సేను కొలుస్తారని ఆర్ఎస్ఎస్ను నిషేధించిన –వల్లభాయి పటేల్ను అలాగే గోవాల్కర్ను కొలుస్తారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు సిద్దాంతం అజేయమైంది కాబట్టే బిజెపి కమ్యూనిస్టులను –తమ శత్రువులుగా చూస్తుందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు: సుదర్శన్ సురవరం సుధాకర్రెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి తనదైన శైలిలో పోరాటాలను నడిపిన సురవరం ఎందరికో –ఆదర్శంగా నిలిచారన్నారు. సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్రెడ్డి 40 చేశారన్నారు. –విద్యుత్ పోరాటంలో సురవరం, బివి రాఘవులు లాంటి వారు ముందుండి ఒక చారిత్రిక ఉద్యమాన్ని నడిపించారని సుదర్శన్ తెలిపారు. సుధాకర్రెడ్డి లాంటి వ్యక్తులు చట్ట సభలలో ఉండి పలు చట్టాలను తీసుకు రావడానికి కారణమయ్యారని ముఖ్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టాల వెనక కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది మరుపురానిదన్నారు. సభలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సిపిఏ =బాధ్యులు, ప్రముఖ వైద్యులు రవీంద్రనాథ్, సిపిఐ (ఎంఎల్) మాసలైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) –న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ –మహ్మద్ మౌలానా, టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ, టియుడబ్ల్యూజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ – తదితరులు ప్రసంగించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా స్పర్శ అధ్యయన వేదిక బాధ్యులు స్పర్శ భాస్కర్, సిపిఏ బాధ్యులు రవిమారుత్, బిఏఎల్ నాయకులు పోట్ల మాధవరావు, ప్రముఖ వైద్యులు వై. ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు వడ్డె నారాయణరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, బిజి క్లైమెంట్, మహ్మద్ సలాం, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి తదితరులు పాల్గొన్నారు.

## డిజెఎఫ్ పెద్దపెల్లి జిల్లా నూతన అధ్యక్షుడిగా కన్నూరి రాజు

ప్రధాన కార్యదర్శిగా కన్నూరి జేష్ కోశాధికారిగా పెయ్యల రమేష్ ఎన్నిక






**అక్షర రేఖ పెద్దపల్లి, సెప్టెంబర్ 13 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడిగా కన్నూరి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన జిల్లా స్థాయి ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. డిజెఎఫ్ వ్యవస్థాపకులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, పిఆర్వో మామిడి స్వామి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కనుకుంట్ల రమేష్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. జిల్లాలోని ప్రతినిధులు హాజరై, స్వచ్ఛమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కును వినియోగించారు. ఈ ఎన్నికల్లో కన్నూరి రాజు జిల్లా అధ్యక్షుడిగా, కన్నూరి జేష్ ప్రధాన కార్యదర్శిగా, పెయ్యల రమేష్ కోశాధికారిగా ఎన్నికై విజయం సాధించారు. ఫలితాలు వెలువడగానే హర్షాతిరేక వాతావరణం నెలకొంది. గెలిచిన అభ్యర్థులను డిజెఎఫ్ సభ్యులు అభినందించారు. తరువాత గెలిచిన అభ్యర్థులు మాట్లాడుతూ డిజెఎఫ్ కుటుంబ సభ్యులు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి కృషి చేస్తాం. జిల్లా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటాం. మాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని అన్నారు. కొత్తగా ఎన్నికైన బృందం సంఘాన్ని మరింత విస్తరింపజేసి, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామని స్పష్టం చేసింది. రాష్ట్ర నాయకత్వం కూడా నూతన అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారిని అభినందించింది. ఎన్నికల కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, డిజెఎఫ్ నాయకులు, సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మిట్టపల్లి గురుకులాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కే హైమావతి.



**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 13, సిద్దిపేట ప్రతినిధి.** శనివారం సాయంత్రం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ శివారులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా పరిశీలించారు. వంటగదిని పరిశీలిస్తూ కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా ఇంప్లిమెంటేషన్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. డైలీ స్టాక్ రిజిస్టర్ను వెరిఫై చేస్తూ రోజువారీగా తీసుకుంటున్న సామాగ్రిని తూకం వేసి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి రుచి మెరుగుపరచాలని ప్రభుత్వం గురుకులాల్లో ప్రతి ఒక్క విద్యార్థిపై ఎంతో డబ్బు ఖర్చు చేస్తుందని తెలిపారు. నాణ్యమైన ఆహారాన్ని రుచికరంగా విద్యార్థులకు అందజేయాలని గురుకులం ప్రిన్సిపల్ నుండి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరు విద్యార్థిని తన సొంత పిల్లల్లాగా అనుకొని వారికి అన్ని సదుపాయాలు కల్పించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

## అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పర్యటన వివరాలు

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 13** ( 1 ) ఆదివారం 14 -9-2025ఉదయం 9.30 కి గంటలకు మధిర టౌన్ లోని కల్యాణ మండపం లో నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ కమిటీ ప్రమాణ శ్రీకారం కార్యక్రమంలో పాల్గొనున్నారు (2) మధ్యాహ్నం 1.30 గంటలకు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర మహిళా వెయిట్ లిఫ్టింగ్ కాంపిటేషన్ కార్యక్రమానికి




ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు (3):సాయంత్రం 3 గంటలకు చింతకాని మండలం కోదుమురు గ్రామం లో మండల గ్రామ కస్టర్స్ ఇంచార్జ్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు మండల గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ తో సమావేశం లో పాల్గొన్నారు 4) :సాయంత్రం 6 గంటలకు చింతకాని మండలం అనంతసాగర్ గ్రామం లో వివిధ పార్టీలనుండి మల్లు నందిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరానున్నార

## 50వ జన్మదిన శుభాకాంక్షలు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 13** జరుపుకుంటున్న శేషం ప్రవీణ్ కి శుభాకాంక్షలు ఈ సందర్భంగా శేషం ప్రవీణ్ ఇలాంటి జన్మదిన శుభాకాంక్షలు మరెన్నో జరుపుకోవాలని మీ సోదరులు మీ ఆత్మీయులు మీ శ్రేయోభిలాషులు మీ స్నేహితులు మరియు మీ కుటుంబ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు మాకు అత్యంత ఆప్తులు ఆత్మీయులు స్నేహశీలి నిరాడంబరులు నిగర్వి బడుగు బలహీన వర్గాల ఆశ్యాజ్యోతి మా అన్న గారైన శ్రీ శేషం ప్రవీణ్ కి హృదయ పూర్వక 50వ జన్మదిన శుభాకాంక్షలు. మీ సోదరులు. ఎర్రగాని. రాజు మొగిలిచర్ల. వెంకట్

# చంద్రుడిపైకి మీ పేరు!

చందమామ రావే.. జాబిల్లి రావే అని పాడుతుంటాం. జాబిల్లి ఎలాగూ మన దగ్గరకు రాదు. పోనీ చంద్రమండలం మీద అడుగుపెడదామన్నా అందరికీ సాధ్యం కాదు. భూమిని వదిలి వెళ్ళకుండానే చంద్రుని చుట్టూ ప్రయాణించాలనుకుంటున్నారా? అంతరిక్ష పరిశోధనలో తదుపరి పెద్ద ముందడుగు వేయడానికి సిద్ధమవుతున్న అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా.. సామాన్యులనూ భాగస్వాములను చేసేందుకు మరోసారి ఓ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టింది. 2026 ఏప్రిల్‌లోగా ప్రారంభం కానున్న ఆర్టెమిస్%–%2 మిషన్ లో భాగంగా ఓరియన్ అంతరిక్ష పరిశోధన నౌకలో వ్యోమగాములు రీడ్ వైజ్‌మన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్, జెరెమీ హాన్సెన్ చంద్రుని చుట్టూ ప్రదక్షిణ చేయనున్నారు. వారితోపాటు ఓ మెమరీ కార్డు సైతం జాబిల్లిని చుట్టి రానుంది. ఈ మెమరీ కార్డ్‌లో చేర్చడానికి తమ పేర్లను సమర్పించాల్సిందిగా ప్రజలను నాసా ఆహ్వానిస్తోంది. చంద్రుడికో నూలుపోగు మాదిరిగా చంద్రుడి మీదకో 'పేరు' అన్నమాట. చరిత్రలో భాగం కావడానికి ఇది ఒక గొప్ప అవకాశం.

**డిజిటల్ బోర్డింగ్ పాస్**

ఆసక్తిగలవారు ఉచితంగా తమ పేరును జోడించి తక్షణమే డిజిటల్ 'బోర్డింగ్ పాస్' పొందగలిగేలా నాసా ఒక ప్రత్యేక పేజీని ఏర్పాటు చేసింది. సేకరించిన పేర్లన్నీ ఓరియన్ లోపల ఇన్ స్టాల్ చేసే ఎస్‌డీ కార్డ్‌లో నిక్షిప్తం చేస్తారు. మొదటిసారిగా సిబ్బందితో కూడిన ఆర్టెమిస్ మిషన్ లో వ్యోమగాములతోపాటు మీ పేరూ జాబిల్లిని చుట్టి వస్తుందన్నమాట. సో, సరదాగా గుర్తుండిపోయేలా మీ పేరుతో డిజిటల్ బోర్డింగ్ పాస్ చేజిక్కించుకునేందుకు మీరూ దరఖాస్తు చేసుకోండి. చివరి తేదీ 2026 జనవరి 21. ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినప్పుడు సామాన్యులనూ భాగస్వాములను చేయడం నాసా ప్రత్యేకత.

**కీలకమైన అడుగు**

10 రోజుల పాటు సాగే ఈ ప్రయాణంలో నాసా కొత్త స్పేస్ లాంచ్ సిస్టమ్, ఓరియన్ అంతరిక్ష నౌక పనితీరును అధ్యయనం చేస్తారు. వ్యోమగాములు భూమి నుండి 2,30,000 మైళ్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించి.. తిరుగు ప్రయాణంలో చంద్రుని అవతలి వైపు చుట్టూ తిరుగుతారు. ఈ దశాబ్దం చివర్లో చంద్రుని ఉపరితలంపై వ్యోమగాములను దింపడం, అలాగే మానవులను అంగారక గ్రహానికి పంపాలన్న నాసా ప్రయత్నంలో ఇది ఒక కీలకమైన అడుగు.

# శాంతి, సౌభాగ్యాలకు చిహ్నంగా మారుద్దాం

ఇంఫాల్, చురాచాంద్‌పుర్

ఘర్షణలతో చీలిపోయిన మణిపుర్‌ను శాంతి, సౌభాగ్యాలకు చిహ్నంగా మారుద్దామని ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. హింసను వీడాలని అక్కడి గ్రూపులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం మణిపుర్ ప్రజల వెంటే ఉంటుందని హామీ ఇచ్చారు. జాతుల ఘర్షణలతో అట్టుడికిన మణిపుర్‌లో తొలిసారిగా శనివారం ఆయన పర్యటించారు. మణిపుర్‌లో రూ.8,500 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. పలువురు బాధితులను పరామర్శించారు. అనంతరం ఇంఫాల్‌తోపాటు కుకీల ఆధిపత్యమున్న చురాచాంద్‌పుర్‌లో జరిగిన బహిరంగసభల్లో మాట్లాడారు. 'ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపం మణిపుర్. దురదృష్టవశాత్తూ హింసవల్ల అందమైన రాష్ట్రంపై మరక పడింది. కొద్దిసేపటి కిందటే సహాయక శిబిరంలో బాధితులతో మాట్లాడా. వారితో మాట్లాడిన తర్వాత మణిపుర్‌లో సరికొత్త సూర్యోదయం చూస్తానన్న ఆశ, నమ్మకం కలిగాయి. అభివృద్ధికి శాంతి అత్యంత ముఖ్యం. గత 11 ఏళ్లలో ఈశాన్యంలో ఎన్నో ఘర్షణలను, వివాదాలను పరిష్కరించాం. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకుని అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారు. ఇటీవల అనేక గ్రూపులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి శాంతి స్థాపన దిశగా సాగుతోంది. అన్ని గ్రూపులు.. శాంతి మార్గంలోకి వచ్చి కలలను సాకారం చేసుకోవాలి' అని మోదీ పేర్కొన్నారు. కొండ, లోయ ప్రాంతాల్లోని ప్రజల మధ్య నమ్మకమనే గట్టి వారధిని నిర్మించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. మదర్ ఇండియాకు మణిపుర్ రత్నం లాంటిదని, ఏ విధమైనా హింసనైనా ఖండించాల్సిందేనని స్పష్టం చేశారు.

**అన్ని రకాలుగా సాయం**

హింస కారణంగా ఇళ్లు కోల్పోయిన వారి కోసం 7,000 ఇళ్లను నిర్మించేందుకు సహకరిస్తామని ప్రధాని తెలిపారు. ఇటీవలే రూ.3,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించామని, రూ.500 కోట్లను నిరాశ్రయులైన వారికోసం ఇవ్వనున్నామని వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాల తర్వాతా మణిపుర్‌లోని కొండ ప్రాంతంలో ఒక్క వైద్య కళాశాలా ఉండేది కాదని, తాము అధికారంలోకి వచ్చాక చురాచాంద్‌పుర్‌లో ఏర్పాటు చేశామని వివరించారు.

**బాధితులతో భేటీ**

ఘర్షణల కారణంగా నిరాశ్రయులైన మైతేయ్, కుకీ ప్రజలతో ఇంఫాల్‌లోని చారిత్రక కంగ్లా కోట కాంప్లెక్స్‌లో, చురాచాంద్‌పుర్‌లోని పీస్ గ్రౌండ్‌లో ప్రధాని భేటీ అయ్యారు. రాష్ట్రంలో శాంతితోపాటు సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి వివరించారు. శరణార్థ శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి ప్రధానికి కానుకగా ఇచ్చింది.

**మిజోరంలో పర్యటన**




మిజోరాంలో శనివారం పర్యటించిన మోదీ, రూ.8,070 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కి.మీ. పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు ఈ లైన్‌లో ఉన్నాయి. లెంగ్‌పుయ్ విమానాశ్రయానికి మోదీ చేరుకున్నారు. ఆయిజోల్‌లో లమ్మువల్ మైదానంలో జరిగే సభలో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన విమానాశ్రయం నుంచే వర్చువల్‌గా ప్రాజెక్టులను ప్రారంభించారు. ఆయిజోల్–దిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్, సైరాంగ్, గువాహటి, కోల్‌కతా మధ్య మరో 2 రైళ్లను మోదీ ప్రారంభించారు.

**మోదీకి ఘన స్వాగతం**

మోదీ ఇంఫాల్ చేరుకున్న సమయంలో జోరు వాన కురిసింది. ఇంఫాల్ నుంచి చురాచాంద్‌పుర్‌కు ఆయన రోడ్డు మార్గంలోనే ప్రయాణించారు. హెలికాప్టర్‌కు వాతావరణం అనుకూలించలేదు. దారిపొడవునా ప్రజలు నిల్చుని ఆయనకు ఘన స్వాగతం పలికారు. చురాచాంద్‌పుర్‌లో తనకు లభించిన ప్రేమ జీవితాంతం మర్చిపోనని ప్రధాని వ్యాఖ్యానించారు.

ఇంఫాల్‌లో ప్రధాని పర్యటన సందర్భంగా కాంగ్రెస్ యువజన విభాగంతోపాటు మణిపుర్ పీపుల్స్ పార్టీ (ఎంపీపీ) నిరసన తెలిపాయి. ఆయన పర్యటనను రాజకీయ ఎత్తుగడగా విమర్శించాయి.

**దేశ ఐక్యతకు స్ఫూర్తి హజారికా గళం**

భారత రత్న భూపేన్ హజారికా గళం నుంచి జాలువారిన గీతాలు దేశ ఐక్యతకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అవి ప్రజల్లో శక్తిని నింపుతున్నాయని తెలిపారు. అస్సాంలోని గువాహటిలో శనివారం సంగీత దిగ్గజం హజారికా శత జయంత్యుత్సవాల్లో ప్రధాని పాల్గొన్నారు. అనురాధ శర్మ పూజారి రాసిన హజారికా జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. రిజర్వు బ్యాంకు తయారుచేసిన రూ.100 రూపాయల స్మారక నాణేన్నీ విడుదల చేశారు. 21 భాషల్లోకి అనువదించిన ఓ పుస్తకాన్నీ ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. హజారికా గీతాలు 'ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్' భావనను కలిగి ఉన్నాయని తెలిపారు. 'హజారికా భౌతికంగా మన మధ్య లేకపోవచ్చు. కానీ ఆయన గళం ప్రజలను శక్తి అందిస్తూనే ఉంది. ఆయన గీతాలు దేశాన్ని ఐక్యంగా ఉంచుతున్నాయి. భారతీయ సంప్రదాయాల్లో ఆయన పాతుకుపోయారు. హింస చెలరేగినప్పుడు ఐక్య ఈశాన్యం కోసం ఆయన తన గళాన్ని వినిపించారు. ఆయనకు భారత రత్న ఇవ్వడం మొత్తం ఈశాన్యానికే గర్వకారణం. నేను ఆయన శత జయంత్యుత్సవాల్లో పాల్గొనడాన్ని గౌరవంగా భావిస్తున్నా' అని ప్రధాని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో సాంస్కృతిక అనుసంధానం అత్యంత ముఖ్యమైనదని అభిప్రాయపడ్డారు. హజారికా శత జయంత్యుత్సవ వేడుక 18 నిమిషాల సంగీత కార్యక్రమంతో ప్రారంభమైంది. ఇందులో 1,200 మంది కళాకారులు పాల్గొన్నారు. వారు అస్సామీ, బెంగాలీ, హిందీ, ఆంగ్లంలో 14 హజారికా గీతాలను ఆలపించారు.

## డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదు

కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు వివిధ హామీలతో తమిళ ప్రజలను మోసం చేస్తున్నాయని తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ పేర్కొన్నారు. తిరుచ్చిరాపల్లి నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన.. భాజపా, డీఎంకేలపై విరుచుకుపడ్డారు. ప్రజలను హింసించే వారిని ఎవ్వర్నీ విడిచిపెట్టమన్నారు. పూర్వం రాజులు యుద్ధాలకు వెళ్లేముందు కులదేవతలకు ప్రార్థనలు చేసేవారని.. అదేవిధంగా తాను తిరుచ్చిరాపల్లిని సందర్శించానన్నారు. ఇక్కడ నుంచి మొదలుపెట్టే ఏ రాజకీయ కార్యక్రమమైనా చివరకు కీలక మలుపు తిరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న ఒకేదేశం–ఒకే ఎన్నిక విధానాన్ని విజయ్ వ్యతిరేకించారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కుట్ర జరుగుతోందని, దక్షిణాది రాష్ట్రాల బలం తగ్గిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్య, విపత్తు సాయం సహా వివిధ కార్యక్రమాల కోసం తమిళనాడుకు నిధులు మంజూరు చేయకపోవడంపై మండిపడ్డారు. దీంతోపాటు హిందీ భాషను తమపై రుద్దే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇలా రాష్ట్రానికి భాజపా ద్రోహం చేస్తుంటే.. డీఎంకే సొంత ప్రజలనే మోసం చేస్తోందని ఆరోపించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని దుయ్యబట్టారు. మరో సభలో మాట్లాడుతూ.. డబ్బు కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, ప్రజా సేవ కోసమే వచ్చానని పేర్కొన్నారు.

**మొరాయించిన మైకు**

విజయ్ తొలి ప్రచార సభలో మైకు మొరాయించింది. దాదాపు 20 నిమిషాల ప్రసంగం చేసినప్పటికీ కేవలం రెండు, మూడు నిమిషాలే స్పష్టంగా వినిపించింది. వేలాదిగా అభిమానులు, కార్యకర్తలు తరలిరాగా.. విజయ్, విజయ్ అనే నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది.

## ఇథనాల్ బ్లెండింగ్ విఫలం

న్యూఢిల్లీ

పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను కలపడంపై ప్రజాగ్రహం వెల్లువెత్తుతున్న తరుణంలో డీజిల్‌లో ఇథనాల్ కలపడం విఫలమైందని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అంగీకరించారు. డీజిల్‌లో పదో వంతు ఇథనాల్‌ను కలపడం కోసం చేసిన ప్రయోగాలు విఫలమయ్యాయని తెలిపారు. మరోవైపు డీజిల్‌కు 10 శాతం ఐసోబ్యూటనాల్‌ను కలపడం సాధ్యమవుతుందా? అనే అంశంపై ఆటోమోటివ్ రీసెర్చ్ ఆసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఆర్ఏఐ) పరీక్షలు చేస్తున్నదని చెప్పారు. ఇండియా సుగర్ అండ్ బయో–ఎనర్జీ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐఎస్ఎంఏ) వార్షిక సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. ఐసోబ్యూటనాల్‌ను ఇతరత్రా వేటితోనూ కలపకుండా ఉపయోగించడంపై కూడా ప్రయోగాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఐసోబ్యూటనాల్ అనేది ఆల్కహాలిక్ కాంపౌండ్, దీనికి మండే స్వభావం ఉంటుంది. పెయింట్స్, కోటింగ్ వంటి పరిశ్రమల్లో దీనిని ద్రావణంగా ఉపయోగిస్తారు. గడ్కరీ మాట్లాడుతూ, ఇటీవల ట్రాక్టర్ కంపెనీలు, వ్యవసాయ పరికరాల తయారీదారుల సమావేశం జరిగిందని, సీఎన్‌జీ, ఐసోబ్యూటనాల్ మిశ్రమం సాధ్యాసాధ్యాల గురించి ఆత్రుత వ్యక్తం చేశారని తెలిపారు.

**ఈ20 ప్రయోగంపై వాహనదారుల్లో వ్యతిరేకత**

ఈ ఏడాది ఏప్రిల్ నుంచి తాము కొంటున్న పెట్రోలులో 20 శాతం ఇథనాల్ ఉన్నట్లు తెలుసుకుని వాహనాల యజమానులు ఉలిక్కిపడ్డారు. ఈ విధానాన్ని 2030నాటికి అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కానీ అకస్మాత్తుగా, రహస్యంగా దీనిని ముందుగానే అమల్లోకి తెచ్చింది. ఫలితంగా ప్రజాగ్రహం వెల్లువెత్తింది. అయితే ఇథనాల్ వాడకం వల్ల వాహనాల మైలేజీ దెబ్బ తింటుందని, కొన్ని పరికరాలు దెబ్బ తింటాయని నిపుణులు చెప్పారు. డీలర్లు మాత్రం ఫ్యూయల్ ఎఫిషియెన్సీ ప్రయోగశాల పరిస్థితుల్లో 2–4 శాతం మేరకు తగ్గవచ్చునని చెప్తున్నారు. రోడ్డుపైకి వెళ్లిన తర్వాత, పాత వాహనాలకు ఈ తగ్గుదల మరింత పెరగవచ్చు. దీనిపై కేంద్రం స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. వాహనాల్లో స్వల్ప మార్పులు చేసుకుంటే సరిపోతుందని చెప్పింది. అయితే ఆయన తాజా ప్రకటనతో ఇథనాల్ 'భావి ఇంధనం' అంటూ ఆయనే చెప్పిన మాటలు డొల్ల అని తేలిపోయింది. ఇథనాల్ కలిపిన పెట్రోల్ ధర లీటరుకు కేవలం రూ.22 మాత్రమే ఉంటుందని ఆయన చెప్పిన మాటలు కూడా నిజం కాలేదు.

## నేవీ చేతికి ఆండ్రోత్ యుద్ధనౌక!

కోల్‌కతా



తీర ప్రాంతానికి చేరువలోని సాగరజలాల్లో శత్రు జలాంతర్గాముల ఉనికిని పట్టేసే యుద్ధనౌక అండ్రోత్ శనివారం నౌకాదళం చేతికి అందింది. కోల్‌కతాలోని ప్రభుత్వ రంగ నౌకా నిర్మాణ సంస్థ గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ) దీన్ని రూపొందించింది. ఈ శ్రేణిలో ఇది రెండో యుద్ధనౌక. మొదటిది ఐఎన్ఎస్ అర్నాలా. అది జూన్ 18న లాంఛనంగా భారత నౌకాదళంలో చేరింది. లక్షదీవుల్లోని అండ్రోత్ అనే దీవి పేరును రెండో యుద్ధనౌకకు ఖరారు చేశారు. ఇందులో దేశీయంగా రూపొందించిన 30 ఎంఎం సర్ఫేస్ గన్ ఉంది. లోతు తక్కువగా ఉన్న జలాల్లోని జలాంతర్గాములను వేటాడే 16 అధునాతన నౌకలకు నేవీ ఆర్డర్ పెట్టింది. ఇందులో ఎనిమిదింటిని జీఆర్ఎస్ఈ ఉత్పత్తి చేస్తోంది. తీర ప్రాంతానికి చేరువలోని జలాలపై నిఘావేసే సామర్థ్యం వీటికి ఉంది. విమానాలతో సమన్వయం చేసుకుంటూ శత్రు జలాంతర్గాములను వేటాడగలవు. అధునాతన పోరాట నిర్వహణ వ్యవస్థలు వీటి సొంతం. ఈ యుద్ధనౌకల్లో తేలికపాటి టోర్పిడోలు, జలాంతర్గామి విధ్వంసక రాకెట్లు ఉన్నాయి.

# నేపాల్ సంక్షోభం...కోల్‌కతా రెడ్‌లైట్ ఏరియాను తాకిన వైనం!

నేపాల్‌లో సంభవించిన తాజా పరిణామాలు అక్కడి సంక్షోభ ప్రభావం ఎల్లలు దాటుతోంది. అనేక దేశాల్లో విస్తరించిన ఉన్న నేపాలీయుల గుండెల్లో గుబులు రేపుతోంది. అదే క్రమంలో మన దేశంలోని పలు సంప్రదాయ వ్యభిచార కేంద్రాల్లో, కోల్‌కతాలోని రెడ్ లైట్ ఏరియాగా పేరొందిన ప్రాంతంలోనూ ఈ పరిణామాల ప్రభావం పడింది. కోల్‌కతాలో, ముఖ్యంగా సోనాగాచిలో నేపాల్ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపాయి, గతంతో పోలిస్తే కొంత మేర తగ్గినప్పటికీ అక్కడ నేపాల్ మహిళలు పెద్ద సంఖ్యలోనే ఇప్పటికీ వ్యభిచార వృత్తిలో ఉన్నారు. కాలిఘాట్ నుంచి హౌరా హుగ్లీలోని పలు వ్యభిచార గృహాలలో నేపాలీలే ప్రధాన భాగాన్ని ఆక్రమించారు, ప్రస్తుతం నేపాల్‌లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులు వీరిని ఆందోళనకు గురి చేస్తున్నాయి. "నేను మూడు రోజులుగా నా తల్లితో మాట్లాడలేదు. నేను కాల్ చేయడానికి ప్రయత్నించిన ప్రతిసారీ, నెట్‌వర్క్ పనిచేయడం లేదని ఫోన్ చెబుతుంది. ఆమె సురక్షితంగా ఉందో లేదో కూడా నాకు తెలియదు," అని దశాబ్ద కాలంగా సోనాగాచిలో నివసిస్తున్న తూర్పు నేపాల్‌కు చెందిన ఒక సెక్స్ వర్కర్ తనను కలిసిన మీడియా ప్రతినిధుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తోంది. "ప్రతి నెలా నేను పోఖారా సమీపంలోని మా తాతామామలతో నివసించే నా ఇద్దరు కుమారులకు డబ్బు పంపుతాను. ఈ నెల, నేను ఏదైనా పంపగలనో లేదో నాకు తెలియదు. వారికి డబ్బు రాకపోతే, నా పిల్లలు ఏం తింటారు? ఎలా తింటారు?" అంటూ మరొక మహిళ విలపించింది. వీరందరి ఆందోళన ఏమిటంటే వారి కుటుంబాల మనుగడ. వారు అలా వేల కిలో మీటర్లు ప్రయాణించి వచ్చి విటుల ముందు తమ శరీరాన్ని విస్తరాకులా పరుస్తున్న కారణమే అది. మన కోల్‌కతా నుంచి నేపాల్‌కు వీరి ద్వారా వెళ్లే మొత్తాలు పెద్దవేమీ కాకపోయినప్పటికీ, గ్రామీణ నేపాల్‌లోని పలు కుటుంబాలకు అవే జీవనాధారం. ఈ ఆకస్మిక సంక్షోభం వీరిపై ఆర్థిక ఒత్తిడిని సృష్టించడమే కాకుండా వారి నిస్సహాయ భావనను మరింత తీవ్రతరం చేసింది. "మేం ఇంటికి వెళ్లాలనుకుంటున్నా, మార్గం కనపడడం లేదు," అని సోనాగాచిలోని మరో నేపాలీ మహిళ అన్నారు. "సరిహద్దు మూసివేశారు అనేక విమానాలు రద్దు అయ్యాయి. మేం ఇక్కడ మా కుటుంబాలు అక్కడే చిక్కుకున్నాయి. మేం నిస్సహాయంగా ఉన్నాం." అంటూ ఆమె భోరుమంది. "ఈ మహిళలు బాధలో ఉండటం సహజం. వారు తమ కుటుంబాలను సంప్రదించలేరు, అలాగే చెల్లింపులు వారికి చేరుతాయో లేదో కూడా వారు ఖచ్చితంగా చెప్పలేరు. అధికారులతో సమావేశం నిర్వహించి, వారు తమ కుటుంబాలతో మాట్లాడి ఇంటికి తిరిగి డబ్బు పంపగలిగే మార్గాన్ని కనుగొనడానికి ప్రయత్నిస్తాము' అని స్థానిక మహిళల సమస్యలపై పనిచేసే ముఖోపాధ్యాయ అన్నారు. సోనాగాచిలోని రెడ్%–%లైట్ జిల్లాలో దాదాపు 200 మంది నేపాలీ సెక్స్ వర్కర్లు ఉంటారని అంచనా. దశాబ్దాలుగా, నేపాలీ మహిళలు కోల్‌కతాలోని రెడ్%–%లైట్ బెల్ట్‌లలో నివసిస్తున్నారు. తరచుగా అక్రమ రవాణా కారణంగా సరిహద్దులు దాటి దారుణమైన పరిస్థితులలో తప్పనిసరై ఈ మురికికూపంలో మగ్గిపోతున్నారు.



# సింగిల్ డిజిట్ శిక్షలేనా ?

-మొదటిపేజీ తరువాయి

(ఎన్‌డీపీఎల్), డ్రగ్స్ ముడిసరుకు తయారీ, కేసుల పురోగతి, శిక్షల నిష్పత్తి, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలపై ఆయన సుదీర్ఘంగా ఉన్నతాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన యంత్రాంగం మంత్రి అడిగిన ప్రశ్నలకు మాత్రం నీళ్లు నమిలినట్టు తెలిసింది. అవసరమైతే ఆబ్కారీ పోలీసులకు కూడా డెడికేటెడ్ ఆయుధాలను ఇస్తామని, అక్రమ మద్యం వ్యవహారాలు, గంజాయి, డ్రగ్స్ అమ్మకాలపై ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఎలాంటి విధానం అమల్లో ఉంది? అనే అంశాలపై అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని, దీనిపై సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.



**మనమెందుకు బ్రాండింగ్ చేయకూడదు?**

'గోవాలో పెన్నీ, మధ్యప్రదేశ్‌లో మహువా (ఇప్పసారా)ను బ్రాండింగ్ చేసి అమ్ముతారు. మన రాష్ట్రంలో కూడా ఈత, తాటి కల్లును బాట్లింగ్ చేసి విక్రయిస్తే గీత కార్మికులకు ఉపాధి పెరుగుతుంది. కల్తీ కల్లు నివారించొచ్చు. రాష్ట్రంలో టాడీ నేచురల్ బ్రూవరీ ఏర్పాటుపై అధ్యయనం చేయండి. నివేదిక ఇస్తే సీఎంతో మాట్లాడతా.'అని మంత్రి జూపల్లి చెప్పారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడుల్లో భాగంగా స్వాధీనం చేసుకున్న నల్లబెల్లాన్ని వృథాగా పారబోయకుండా రైతులకు విక్రయించే అంశాన్ని పరిశీలించాలని మంత్రి జూపల్లి సూచించారు. ఎన్‌డీపీఎల్ మద్యాన్ని కూడా ధ్వంసం చేయకుండా, నాణ్యతను పరీక్షించి తిరిగి విక్రయించేందుకు గల అవకాశాలను కూడా అధ్యయనం చేయాలని చెప్పారు.

**సమన్వయం ముఖ్యం**

చర్లపల్లిలోని రసాయనిక పరిశ్రమలో డ్రగ్స్‌కు అవసరమైన రసాయనాలు తయారు చేస్తుంటే ఎందుకు నిఘా వర్గాలు గుర్తించలేకపోయాయని మంత్రి జూపల్లి ప్రశ్నించారు. నేరాల నియంత్రణకు ఇతర రాష్ట్రాల అధికారులతో సమన్వయం ముఖ్యమని సూచించారు. గంజాయి, డ్రగ్స్ కేసుల్లో కింగ్‌పిన్‌లను గుర్తించి వారిపై పీడీ యాక్టులను నమోదు చేయాలని, పాత నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనించి యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్న డ్రగ్స్, సింథటిక్ డ్రగ్స్ వినియోగాన్ని నియంత్రించాలని ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, కమిషనర్ సి.హరికిరణ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం, అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖుర్షేలతో పాటు అన్ని జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

# రేయింబవళ్లు.. రైతుల క్యూ!

హైదరాబాద్

రాష్ట్రంలో యూరియా పంపిణీ పోలీసుల చేతుల్లోకి వెళ్తోంది. పంటల అదును దాటిపోతోందన్న బాధతో రైతు వేదికల ముందు యూరియా కోసం పడిగాపులు పడుతున్న రైతులు.. ఎలాగైనా యూరియా దక్కించుకోవాలన్న ఆశతో పరస్పరం దాడులకు దిగుతున్నారు. దీంతో చాలాచోట్ల రైతులను అదుపు చేసేందుకు సాయుధ పోలీసులను మోహరిస్తున్నారు. వ్యవసాయ సహకార సొసైటీలకు వస్తున్న యూరియా తక్కువగా ఉండటం, రైతులు అధిక సంఖ్యలో లైన్లలో వేచిచూస్తుండటంతో అధికారులు టోకెన్ల పంపిణీకి జంకుతున్నారు. ఆ బాధ్యతను కూడా పోలీసులకే అప్పగిస్తున్నారు.



**తరుముతున్న కాలం..**

రాష్ట్రంలో వానాకాలం వరి పంట చాలా జిల్లాల్లో పొట్టదశకు వచ్చింది. గింజ గట్టి పడేందుకు, మొక్కకు బలాన్నిచ్చేందుకు ఇప్పుడు యూరియా వాడకం అత్యవసరం. అదును తప్పితే యూరియా వేసినా ఉపయోగం ఉండదు. దీంతో రైతులు సొసైటీ ఆఫీసులు, యూరియా దుకాణాల ముందు రాత్రి పగలు పడిగాపులు పడుతున్నారు.

రాష్ట్రంలోని 500 రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ జరుపుతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించారు. దీంతో ఆయా క్లస్టర్ల పరిధిలోని గ్రామాల ప్రజలంతా ఉదయాన్నే రైతు వేదికల వద్దకు వచ్చి లైన్లల్లో నిలబడుతున్న దృశ్యాలు దాదాపు అన్ని జిల్లాల్లో కనిపిస్తున్నాయి. మరినాట్లు ముందుగా పడే ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మలిదశ యూరియా వాడకం కోసం రైతులు పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి.

'అదును తప్పుతోంది.. ఒక్క బస్తా అయినా ఇప్పించండి'అని కామారెడ్డి, నిజామాబాద్, నల్లగొండ, కరీంనగర్, జగిత్యాల మొదలైన జిల్లాల రైతులు అధికారులను ప్రాధేయపడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. యూరియా కొరత లేకుండా కేంద్రంతో మాట్లాడి తెప్పిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రోజూ ప్రకటనలు ఇస్తున్నా.. వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.

**ఉన్నది 23 వేల మెట్రిక్ టన్నులే..**

రాష్ట్రానికి కేంద్రం నుంచి వస్తున్న యూరియా ఏ రోజుకు ఆరోజే అన్నట్లుగా అయిపోతోంది. నిల్వ లేకుండా డిమాండ్‌కు అనుగుణంగా వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్ అధికారులు యూరియాను ఆయా జిల్లాల్లో డిమాండ్ అధికంగా ఉన్న మండలాలకు పంపిస్తున్నారు. రైల్వే వ్యాగన్ల ద్వారా ప్రతిరోజు 5 వేల టన్నులకు తగ్గకుండా యూరియాను కేంద్రం నుంచి తెప్పిస్తున్నా.. అది ఏమూలకు సరిపోవడం లేదు. శనివారం ఉదయం 10 గంటలకు రాష్ట్రంలో 23 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు మాత్రమే ఉన్నాయి. అందులో సొసైటీల వద్ద 6 వేల మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్ల వద్ద 7 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉంది. ఉదయం దుకాణాలు తెరిచిన వెంటనే టోకెన్ల ప్రకారం ఒక్కో రైతుకు ఒక బస్తా చొప్పున ఈ నిల్వల్లో 70 శాతం వరకు పంపిణీ చేసి, మిగతా నిల్వను మరుసటి రోజు కోసం దాచిపెడుతున్నారు. మార్క్‌ఫెడ్ గోదాముల్లో ఉన్న 10 వేల మెట్రిక్ టన్నులను ఆచితూచి పంపిస్తున్నారు. వీటికి తోడు ఆ రోజు వచ్చే రైల్వే వ్యాగన్ల లోడ్ మీదనే వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్ ఆధారపడుతోంది.

**సరఫరా చేసింది 7 లక్షల టన్నులు..**

రాష్ట్రంలో ఈ వానకాలం సీజన్‌లో ఇప్పటివరకు సరఫరా చేసిన యూరియా 7 లక్షల మెట్రిక్ టన్నులు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో 1.31 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. 1.32 కోట్ల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అంచనా వేయగా, ఒక లక్ష ఎకరాలు తక్కువగా అంచనాలో 98 శాతం మేర సాగయ్యాయి. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో సాగు విస్తీర్ణం ఉన్నది ఈ సీజన్‌లోనే. ఇందులో యూరియా అత్యధికంగా వినియోగించే వరి ఏకంగా వ్యవసాయ శాఖ అంచనాలకు మించి 104 శాతం సాగైంది. 65.52 లక్షల ఎకరాల్లో వరి పంట సాగుచేశారు. మొక్కజొన్న కూడా అంచనాకు మించి 122 శాతం.. అంటే 6.36 లక్షల ఎకరాల్లో సాగైంది. పత్తి 45.76 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఈ మూడు పంటలకే కాకుండా ఉద్యాన పంటలకు కూడా యూరియా వినియోగం అధికంగా ఉండడంతో రైతులకు ఈ పరిస్థితి తలెత్తింది. గత సంవత్సరం కన్నా దాదాపు 10 లక్షల ఎకరాలు పంటల విస్తీర్ణం పెరగ్గా, యూరియా కేటాయింపులు మాత్రం తగ్గాయి. ఈ నెలాఖరు వరకు 9.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రావాల్సి ఉండగా, ఇప్పటివరకు వచ్చింది 7 లక్షల మెట్రిక్ టన్నులే. కనీసం మరో 2 లక్షల మెట్రిక్ టన్నులు వెంటనే వస్తే తప్ప రైతులకు బాధలు తప్పవు. అదును తప్పిపోయిన తరువాత యూరియా వచ్చినా ఉపయోగం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఏప్రిల్ నెల నుంచే యూరియా విక్రయంలో రేషన్ పద్ధతి పాటించేలా చేయడంలో విఫలమైన అధికార యంత్రాంగం.. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరిస్తోంది. దీంతో సామాన్య చిన్న, సన్నకారు రైతులు ఒక్కో యూరియా బస్తా కోసం పడిగాపులు పడుతున్నారు.

# గ్రూప్-1 పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్**

హైదరాబాద్

గ్రూప్–1, గ్రూప్–2 పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వానికి స్పష్టత లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా యువతకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్‌ల కోసం ఎదురుచూస్తున్నారని, యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ దీక్షకు దిగకముందే ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇవ్వాలన్నారు. ఈ మేరకు శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వానికి రాంచందర్‌రావు విజ్ఞప్తి చేశారు.



## కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా సాధిస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అంజద్ హుస్సేన్, సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ...

"కృష్ణా జలాల్లో తెలంగాణకు ఇంతకాలం జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేయాలి. రాష్ట్ర సాగు, తాగునీటి అవసరాలతోపాటు మెట్ట, కరవు ప్రాంతాలైన ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప వేరే గత్యంతరం లేదనే విషయాన్ని ట్రైబ్యునల్ దృష్టికి బలంగా తీసుకెళ్లాలి.

నదీజలాల వాటాల పంపిణీ, సహజ న్యాయసూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడిన తెలంగాణకు కృష్ణాలో 904 టీఎంసీల నీళ్లు రావాల్సి ఉంది. అందుకనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలి.

ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణాపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించతలపెట్టిన, అసంపూర్తిగా ఉన్న, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రైబ్యునల్ ముందుంచాలి.

పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన న్యాయమైన వాటాలను సాధించకపోగా... ఏపీకి 512 టీఎంసీలను కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసింది.

పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ నాటి ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. ఈ నిర్లక్ష్య, ఉదాసీన వైఖరి కారణంగా ఏపీ కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయిన విషయాన్ని ట్రైబ్యునల్‌కు వివరించాలి. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోలేదు.

శ్రీశైలం జలాశయం పూర్తిగా నిండకముందే... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు నుంచి రోజుకు 10 టీఎంసీల నీటిని ఇతర బేసిన్లకు తరలిస్తోంది. ఇందుకోసం కాలువల సామర్థ్యాన్ని పెంచుకుంటోంది. పట్టిసీమ తదితర ప్రాజెక్టుల నుంచి సైతం ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న తీరును ఆధారాలతో సహా ట్రైబ్యునల్‌కు నివేదించాలి" అని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు.

బూర్గుల నిబద్ధత నేటితరానికి ఆదర్శం: సీఎం

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధత నేటి తరానికి ఆదర్శం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బహుభాషావేత్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా ఆయన రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆదివారం బూర్గుల వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి బూర్గుల చట్టబద్ధత కల్పించి భూ సంస్కరణలకు నాంది పలికారన్నారు.

## భాజపాలో భారత రాష్ట్ర సమితి మానసికంగా విలీనమైంది

**పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్**

హైదరాబాద్

తెలంగాణలో కేసీఆర్ కుటుంబ రాజకీయ శకం ముగిసిందని, భాజపాలో భారత రాష్ట్ర సమితి మానసికంగా విలీనమైందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. కాళేశ్వరం విషయంలో సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవడానికి భాజపాతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుందని, అందుకే ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉందని ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి అధ్యక్షతన ఇందిరాభవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. 'మోదీ మెప్పు పొంది కాళేశ్వరం విచారణ నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా కేటీఆర్, హరీశ్‌రావులు రాహుల్‌గాంధీని విమర్శిస్తున్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో తేలుస్తామని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు అన్నారు. మరిన్ని రోజులైనా ఎందుకు మౌనంగా ఉన్నారు? పార్టీ ఫిరాయింపుల అంశం స్పీకర్ పరిధిలో ఉంటుంది. కాంగ్రెస్‌లో యువతకు అవకాశాలు రావడానికి రాహుల్‌గాంధీనే కారణం. ఆయన ప్రధానమంత్రి కావడమే ఎజెండాగా యువజన కాంగ్రెస్ పని చేయాలి' అని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఆయా సమావేశాల్లో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, నాయకులు కోట నీలిమ, రోహిన్‌రెడ్డి, సామ రాంమోహన్‌రెడ్డి, సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలను మ్యానిపులేట్ చేయలేరని చెప్పలేం



-మొదటిపేజీ తరువాయి

ఎస్ఐఆర్ పేరుతో ఈసీ పరిధి అతిక్రమణ..

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం తన పరిధిని దాటి వ్యవహరించిందని అశోక్ లావాసా అభిప్రాయపడ్డారు. ఎన్నికల సంఘం చరిత్రలోనే ఇది అత్యంత వివాదాస్పద అంశమని తెలిపారు. ఓటర్ల జాబితాలో స్థానం కోసం పౌరసత్వాన్ని రుజువు చేసుకోవాలని పౌరులపై బాధ్యతలను వేయడం ఇదే తొలిసారి అన్నారు. గతంలో గుర్తింపు, పుట్టిన తేదీ, నివాస ధ్రువీకరణ పత్రాలు ఇస్తే ఓటరుగా నమోదు చేసేవారని గుర్తుచేశారు.

దేశంలో పౌరసత్వం రుజువుకు ప్రభుత్వం ఎలాంటి ధ్రువీకరణ పత్రం ఇవ్వదని.. పాస్‌పోర్టు కూడా ఆధార్, ఓటర్ గుర్తింపు కార్డుల తరహాలో పౌరసత్వ రుజువు కాదని తెలిపారు. కొత్తగా దేశ పౌరసత్వాన్ని స్వీకరించే వారికే అలాంటి పత్రాలు ఇస్తుందని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రోడ్లపై నివసించే నిరాశ్రయులకు సైతం ఓటు హక్కు కల్పించడానికి నాటి కేంద్ర ఎన్నికల సంఘం తొలి కమిషనర్ చర్యలు తీసుకున్నారని తెలిపారు.

**వారు ఓటు హక్కు కోల్పోతారు..**

ఎస్ఐఆర్ నిర్వహణ వెనుక ఉద్దేశం, పాటించిన సూత్రాలు, అమలుపరిచిన విధానంపై ఎన్నో సందేహాలు లేవనెత్తాయని అశోక్ లావాసా అన్నారు. అర్హులందరికీ ఓటర్ల జాబితాలో స్థానం కల్పిస్తామని, అనర్హులని తొలగిస్తామంటే ఎవరికీ అభ్యంతరం ఉండదని తెలిపారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ ప్రక్రియను చేపట్టడం, ముందస్తు ప్రకటన లేకుండా అకస్మాత్తుగా ఎస్ఐఆర్‌ను అమలు చేయటం వివాదాస్పదమైందని చెప్పారు. చివరిసారిగా 2003లో ఎస్ఐఆర్‌ను 8 నెలల్లో నిర్వహించగా, ఈసారి 90 రోజులు మాత్రమే గడువు ఇవ్వడంతో ఎన్నో ఇబ్బందులొచ్చాయని అన్నారు. దేశంలో పుట్టి ఎలాంటి భూమి లేని, బడికి వెళ్లని, ఎలాంటి ప్రభుత్వ పథకం కింద లబ్ధి పొందని వారు ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసీ నిర్దేశించిన 11 డాక్యుమెంట్లలో ఏదీ పౌరసత్వాన్ని ధ్రువీకరించదని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి అందరూ కలిసి పనిచేయాలని అశోక్ లావాసా పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలను సమాచార చట్టం పరి ధిలోకి తీసుకురావాలని కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన తీర్పు అమలు కావడం లేదని, రాజకీయ పార్టీలన్నీ దీనికి వ్యతిరేకంగా ఉన్నాయని అశోక్ లావాసా విమర్శించారు.



## నన్ను గుర్తుపెట్టుకోండి.. మర్చిపోవద్దు.. అనుష్క బాటలోనే మరో హీరోయిన్.. సంచలన నిర్ణయం..

అనుష్క శెట్టి ఇటీవలే సోషల్ మీడియాకు బ్రేక్ తీసుకున్నట్లు వెల్లడించింది. తాజాగా మరో హీరోయిన్ సైతం నెట్టింటికి గుడ్ బై చెప్పేసింది. ఇక నుంచి తాను ఎలాంటి పోస్టులు చేయనని.. అభిప్రాయాలను తన ఖాతాలో పోస్ట్ చేయనని చెప్పింది. ఆమె మరెవరో కాదు.. మలయాళంలో స్టార్ డమ్ సంపాదించుకున్న ఐశ్వర్య లక్ష్మి. దక్షిణాదిలో అనేక చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది. గాడ్సే సినిమాతో తెలుగులోనూ పాపులర్ అయ్యింది. థగ్ లైఫ్, మామన్, కింగ్ ఆఫ్ కొత్త, మట్టి కుస్తీ, పొన్నియన్ సెల్వన్ వంటి చిత్రాల్లో నటించింది. ఇప్పుడు సాయి ధరమ్ తేజ్ సరసన సంబరాల ఏటిగట్టు చిత్రంలో నటిస్తుంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాకు దూరంగా ఉండనున్నట్లు వెల్లడించింది. "ప్రస్తుతం నేను ఉంటున్న ఈ సినిమా అనే ఆటలో ఉండేందుకు సోషల్ మీడియా ఎంత అవసరమో నాకు తెలుసు. చిత్ర పరిశ్రమ స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. కాలానికి అనుగుణంగా మారడం అవసరమని తెలుసుకున్నాను. అందుకే సోషల్ మీడియా నాకు అనుకూలంగా ఉంటుందని అనుకున్నాను. ఆ నిర్ణయమే అలవాటు పడేలా చేసింది. కానీ ఇది నా పనిని పూర్తిగా డిస్టబ్ చేసింది. నేను చేయాలనుకున్న పనులకు దూరం చేసింది. నాలో దాగి ఉన్న నిజమైన ఆలోచనలను సోషల్ మీడియా దోచుకుంది. నా చిన్న చిన్నఆనందాన్ని కూడా దుఃఖంగా మార్చేసింది. నా భాషను, పదాలను దెబ్బతీసింది. నా ఆనందాలన్నింటినీ తీసివేసింది. సోషల్ మీడియా వల్ల వచ్చిన ఇబ్బందులను ఎదుర్కోనేందుకు చాలా కష్టపడ్డాను. ఇంటర్నెట్ ఊహలకు తగినట్లుగా నేను జీవించలేకపోతున్నాను. ప్రస్తుతం రోజుల్లో ఇన్ స్టా లేని వారిని ప్రజలు మర్చిపోతారని తెలుసు. కానీ నేను ఆ సాహసం చేయడానికి రెడీగా ఉన్నాను. ఇప్పుడు నేను ఇంటర్నెట్ కు దూరంగా ఉంటాను. నా జీవితంలో మరిన్ని బలమైన బంధాల ఏర్పడుతాయని అనుకుంటున్నాను. ఎప్పటిలాగే నన్ను గుర్తుపెట్టుకోండి. మర్చిపోకండి.. ప్రేమతో ఐశ్వర్యలక్ష్మి" అంటూ షేర్ చేసింది.



## సూర్య సినిమాకు రిలీజ్ కష్టాలు

వరస డిజాస్టర్లతో సతమతమవుతున్న సూర్యకు కంగువ, రెట్రో ఇచ్చిన షాకులు మామూలువి కాదు. కమర్షియల్ గా ప్రూవ్ చేసుకున్న ఇద్దరు పెద్ద డైరెక్టర్లతో చేతులు కలిపితే వాళ్లేమో జీవితంలో మర్చిపోలేని ఫ్లాపులు కానుకగా ఇచ్చారు. దెబ్బకు సూర్య మార్కెట్ రిస్కుతో పడిందనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఆర్జె బాలాజీ దర్శకత్వంలో తను నటించిన కొత్త సినిమా కరుప్పు షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఫాంటసీ టచ్ ఉన్న మాస్ సబ్జెక్టుగా అభిమానుల్లో దీని మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే రిలీజ్ డేట్ విషయంలో టీమ్ ఇప్పటిదాకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం విచిత్రం. తొలుత 2026 సంక్రాంతి అనుకున్నారు. కానీ జనవరి 9 జన నాయగన్, జనవరి 14 పరాశక్తి వస్తున్నాయి. వీటి మీదున్న హైప్ తో పోలిస్తే కరుప్పు దరిదాపుల్లో కూడా లేదు. పైగా తెలుగు వెర్షన్ కు పోటీగా రాజా సాబ్, మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు, రవితేజ 76 అఫీషియల్ గా రేస్ లో ఉన్నాయి. వీటితో పోటీ పడితే కరుప్పు కారు కింద అప్పడంలా నలిగిపోవడం ఖాయం. అందుకే అంత రిస్క్ ఎందుకులే అని భావించి ఏప్రిల్ 14 వైపు చూస్తున్నారని చెన్నై టాక్. అంటే ఇప్పటి నుంచి ఆరు నెలల పైనే సమయం ఉంటుంది. ఇంకో ట్విస్ట్ ఏంటంటే కోరుకున్న రేట్ కి కరుప్పు ఓటిటి డీల్ జరగలేదట. ఇంకో వైపు మన టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరితో సూర్య చేస్తున్న సినిమా శరవేగంగా పరుగులు పెడుతోంది. నిజానికి దీన్ని సమ్మర్ లో రిలీజ్ చేయాలని సితార సంస్థ ప్లాన్ చేస్తోంది. ఇప్పుడు కరుప్పు కనక ఏప్రిల్ కోరుకుంటే అప్పుడు వెంకీ మూవీని దసరా లేదా దీపావళికి వాయిదా వేయాల్సి ఉంటుంది.



## వయసు పెరిగినా తరగని అందం

పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? ఒకప్పుడు తెలుగులో ఆమె తోపు హీరోయిన్. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. తెలుగులో ఆమె చేసింది తక్కువ సినిమాలే అయినా%ొ% సహజ నటనతో కట్టిపడేసింది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో రాణించిన ఈ ముద్దుగుమ్మ.. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే సినిమాలకు దూరమయ్యింది. చాలా కాలం తర్వాత ఇప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్ అయ్యింది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంటుంది. తాజాగా బ్లాక్ డ్రెస్ లో గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేసింది. వయసు పెరిగినా ఏమాత్రం తరగని అందంతో కుర్ర హీరోయిన్లకు పోటీగా నిలిచింది. ఇంతకీ ఆమె ఎవరో గుర్తుపట్టారా.. ? ఆ హీరోయిన్ పేరు కనిహ. ఈ పేరు తెలియని ప్రేక్షకులు ఉండరు. అసలు పేరు దివ్య వెంకట సుబ్రహ్మణ్యం. 2002లో దర్శకుడు మణిరత్నం సొంత నిర్మాణ సంస్థ మద్రాస్ టాకీస్ నిర్మించిన ఫైవ్ స్టార్ అనే సినిమాతో తమిళ సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2003లో తెలుగులో శ్రీకాంత్ హీరోగా నటించిన ఒట్టేసి చెబుతున్న సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాలో అందం, అమాయకత్వం.. అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత రవితేజ నటించిన నా ఆటోగ్రాఫర్ స్వీట్ మెమోరీస్ చిత్రంలో నటించింది. ఈ రెండు సినిమాల తర్వాత తెలుగులో మరో మూవీ చేయలేదు. కానీ తమిళం, మలయాళంలో కలిపి మొత్తం 20చిత్రాల్లో నటించింది.

## సేఫ్ గేమ్ వదిలేస్తున్న సాయిశ్రీనివాస్



హీరోలు కెరీర్ పరంగా మార్కెట్ పెంచుకోవాలన్నా, ఇమేజ్ మారాలన్నా రిస్కులు చేయాలి. రకరకాల జానర్లు టచ్ చేయాలి. అప్పుడే నటనతో పాటు అన్నివిధాలా మెరుగు పడే అవకాశం ఉంటుంది. బెల్లంకొండ సాయిశ్రీనివాస్ వరస చూస్తుంటే అదే అనిపిస్తోంది. క్రమంగా తను రొటీన్ కు దూరంగా వెళ్తున్నాడు. గ్యాప్ రావడానికి ముందు వచ్చిన చివరి తెలుగు సినిమా అల్లుడు అదుర్స్ పెద్ద పాఠమే నేర్పించినట్టు ఉంది. అందుకే తమిళంలో కమెడియన్ సూరి హీరోగా చేసిన పాత్రను ఇక్కడ రీమేక్ లో చేయడానికి సిద్ధపడ్డాడు. భైరవం కమర్షియల్ గా పెద్దగా ఆడలేదు కానీ పెర్ఫార్మన్స్ పరంగా దక్కిన మార్కులు ఎక్కువే. తాజాగా కిష్కిందపురితో మరో రిస్క్ చేశాడు. మాములుగా హారర్ జానర్ ని స్టార్ హీరోలు ట్రై చేయరు. చంద్రముఖితో రజనీకాంత్ దాన్ని బ్రేక్ చేసినప్పటికీ మిగిలినవాళ్లు కొనసాగించలేదు. వెంకటేష్ నాగవల్లితో, నాగార్జున రాజుగారి గది 2తో లెక్క తప్పారు కానీ సరిగా వాడుకుంటే దెయ్యాల కథలు కాసులు కురిపిస్తాయి. లారెన్స్ ఇంత పెద్ద స్థాయికి రావడానికి కారణం ముని సిరీసే. అందుకే సాయిశ్రీనివాస్ ఇమేజ్ లెక్కలు, మార్కెట్ వగైరాలు చూసుకోకుండా దెయ్యాల స్టోరీకి ఎస్ చెప్పాడు. సెకండాఫ్ లో విలన్ కే ఎక్కువ ఎడ్జ్ ఉన్నా దర్శకుడు కౌశిక్ మీద నమ్మకంతో అడిగిందల్లా చేసుకుంటూ వెళ్ళాడు. కిష్కిందపురి కమర్షియల్ రేంజ్ ఏంటనేది తేలడానికి ఇంకా టైం పడుతుంది కానీ సాయిశ్రీనివాస్ నెక్స్ట్ లైనప్ కూడా డిఫరెంట్ గానే కనిపిస్తోంది.

## నా కుటుంబాన్ని నిలబెట్టారు, నాలో భయాన్ని చంపేశారు: మనోజ్ భావోద్వేగం



విజువల్ వండర్‌గా తెరకెక్కిన మిరాయ్ సినిమాకు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వస్తోంది. థియేటర్లు జనాలతో కిక్కిరిసిపోతున్నాయి. సెప్టెంబర్ 12న రిలీజైన ఈ మూవీ తొలి రోజు రూ.27.20 కోట్లు రాబట్టిందని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. తేజ సజ్జ ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీలో మంచు మనోజ్ విలన్‌గా నటించాడు. శనివారం (సెప్టెంబర్ 13) ఈ సినిమా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఇలాంటి సక్సెస్ మీట్‌లో పాల్గొని చాలాకాలమైందంటూ మనోజ్ భావోద్వేగానికి లోనయ్యాడు. సక్సెస్ వేదికపై నిలబడ్డందుకు సంతోషంగా ఉంది. దాదాపు 10-12 ఏళ్ల తర్వాత నా ఫోన్ మోగుతోంది. అందరూ సినిమాల మీద సినిమాలు తీస్తున్నారు. కానీ, నాకు చాలాకాలమైంది. నిన్నటినుంచి అందరూ ఫోన్లు చేసి విషెస్ చెప్తుంటే అంతా కలలాగే ఉంది. దర్శకుడు కార్తీక్ ఏం ఆలోచించుకుని కథ రాసుకున్నారో కానీ నాకోసం ఓ పాత్ర రాసుకుని అడిగారు. అందుకు ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఈ సినిమా నన్ను ఎక్కడికో తీసుకెళ్తుంది అని కార్తీక్ నాకు చెబుతూ ఉండేవాడు. ఆ మాట చాలనుకున్నాను. ఎప్పుడూ ఏదో కొత్తగా ట్రై చేయాలని వెతుకుతూ ఉండేవాడిని. అప్పుడు సోషల్ మీడియాలో.. అన్నా, కమ్‌బ్యాక్ ఎప్పుడు? సినిమా చేయు, నీకు హిట్టు పడాలి, కమ్‌బ్యాక్ ఇవ్వు అని అడుగుతూ ఉండేవారు. వస్తున్నాను తమ్ముడు, ?త్వరలోనే చేస్తాను అనేవాడిని. బయటకు ధైర్యంగా మాట్లాడినా లోపల మాత్రం ఏదో తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు దగ్గరివరకు వచ్చి వెళ్లిపోయాయి. ఒకటనుకుంటే ఇంకోటి జరిగేది. నా కుటుంబాన్ని నిలబెట్టారు ఇలాంటి సమయంలో డైరెక్టర్ కార్తీక్, నిర్మాత విశ్వప్రసాద్ నన్ను నమ్మారు. కార్తీక్‌లాంటి దర్శకుడు, టెక్నీషియన్‌ను నా జీవితంలో చూడలేదు. మిమ్మల్ని దగ్గరినుంచి చూసినందుకు సంతోషంగా ఉంది. మీరు నన్నొక్కడినే కాదు, నా కుటుంబాన్ని సైతం నిలబెట్టారు. ఇంతవరకు ఎక్కడా చెప్పలేదు కానీ నాలో ఓ భయం ఉండేది. నేను పెరిగినట్లుగా నా పిల్లల్ని అలా పెంచగలుగుతానా? వాళ్లను బాగా చూసుకోగలుగుతానా? అని రోజూ భయపడేవాడిని. ఆ భయాన్ని మీరు చంపేశారు. నేను గెలవాలని కోరుకున్న ప్రతి ఒక్కరి పాదాలకు నా వందనం అని మనోజ్ భావోద్వేగానికి లోనయ్యాడు.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com